## వాల్మీకి మహర్షి కారణజన్ముడు
**వాల్మీకి జయంతి వేడుకల్లో కలెక్టర్**

విశాలాంధ్ర-పార్వతీపురం : మహాకవి, రామాయణాన్ని అందించిన వాల్మీకి మహర్షి కారణజన్ముడని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి కొనియాడారు. మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాలను వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి జీవితం ఎంతో విలక్షణమైనదని, తనరామాయణ ఇతిహాసం మానవాళికి రచించిన తొలి గ్రంథమని అన్నారు. ఆదికావ్యమైన వాల్మీకి రామాయణం భారతీయ భాషలోనే కాక అన్ని ప్రాంతాల్లో ఆదరణ పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇ.అప్పన్న, ఇతర అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో 8వ తరగతిలో సీటు సాధించిన కృషి స్కూల్ విద్యార్థిని

విశాలాంధ్ర- సీతానగరం : ఇటీవల నవోదయప్రకటించిన 8వ తరగతిలో ఓబీసీ గర్ల్స్ కేటగిరీలో కృషి విద్యానికేతన్ విద్యార్థి బళ్ల కృష్ణపురం గ్రామంకు చెందిన చీపురుపల్లి ఉష్శ్రీ ఎంపికైనట్లు కరస్పాండెంట్ ద్వారపురెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. కృషినుండి ఇంతవరకు 22 మంది ఎంపిక కావడం జరిగిందని కరస్పాండెంట్ ద్వారపురెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఈ విజయాలకు సహకరించిన పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందికి, తల్లిదండ్రులకి, విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రాణాలు తీసేసి పరామర్శలా...
**సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు**

విశాలాంధ్ర-కురుపాం : రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో మౌలిక సదుపాయాలు సకాలంలో అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శించి విద్యార్థులు మరణాంతర పరామర్శలు సిగ్గుచేటైన పని అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు ధ్వజమెత్తారు. గిరిజన సంక్షేమ శాఖ నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణాలు మృత్యుఒడికి చేరాయని, 130మంది ఆస్పత్రి పాలయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరంలో సుమారు 11 మృతిచెందితే యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సిన అభివృద్ధి, సదుపాయాలు, వైద్య సేవలపై ఇంకా మెతక వైఖరి సరికాదన్నారు. అత్యధిక శాతం విద్యార్థులు నాణ్యమైన పౌష్టికాహారం అందకపోవడంతో రక్తహీనతతో బాధపడుతుంటే ఎలాంటి చర్యలు లేకపోవడమే నిర్లక్ష్యానికి సాక్ష్యం అన్నారు. విద్యార్థులు వరుస మరణాలు వందలాది మంది ఆసుపత్రిలో మరణసయ్యపై ఉంటే గిరిజన సంక్షేమశాఖ మంత్రి, ఎమ్మెల్యేలు మూగనోముకు ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులంలో తక్షణమే వైద్య సిబ్బంది నియామకం, అదనపు వైద్య సేవలు ఏర్పాటు చేయాలని కోరారు. సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రాణాలు కాపాడేందుకు పోరాటానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులు సమస్యలపై సకాలంలో స్పందించిన గుణం అలవాటు చేసుకోవాలని హితవు పలికారు.

## ఆశ్రమ, గురుకుల పాఠశాల మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించండి
**గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిని కోరిన గిరిజన సంఘాల నాయకులు**

విశాలాంధ్ర - కురుపాం : మన్యం జిల్లాలో గిరిజన సంక్షేమ ఆశ్రమ మరియు గురుకుల పాఠశాల, కళాశాలలకు వసతి గృహాలకు మౌలిక సదుపాయాలు కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి ఎంఎం నాయక్ ను గిరిజన సంఘాల నాయకులు కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న గిరిజన విద్యార్థులకు కార్పొరేట్ వైద్యం అందించాలని, మృతి చెందిన విద్యార్థి కుటుంబాలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి గురుకులం, ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు జీవిత భీమ (స్టూడెంట్ ఇన్సూరెన్స్) పాలసీ ఏర్పాటు చేయాలని, మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనారోగ్యానికి గురై మృత్యువాత పడితే చిరుద్యోగులపై చర్యలు తీసుకోవడం బాధాకరం వారిపై తీసుకున్న చర్యలు వెనక్కి తీసుకోనీ వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. కురుపాం గురుకులం పాఠశాలలో పని చేస్తున్న పేద గిరిజన చిరుద్యోగి అయిన ఎఎన్ఎంఎస్.విజయ గారి సస్పెన్షన్ తక్షణమే ఎత్తివేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలనీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరిక చంద్రశేఖర్, పల్ల సురేష్, దోని సురేష్, రామకృష్ణ, లోవరాజ్ కె.టి.బాబ్జీ పాల్గొన్నారు.

## ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి

విశాలాంధ్ర-పార్వతీపురం : విద్యార్థులందరూ బాగా చదువుకొని ఉన్నతస్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ డా.ఎస్.ప్రభాకర రెడ్డి ఆకాంక్షించారు. అనారోగ్యానికి గురై చికిత్స పొంది పార్వతీపురం జిల్లా ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన 16మంది విద్యార్థులతో కలెక్టర్ మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశ మయ్యారు. ఈసందర్భంగా అనారోగ్యానికి గురై త్వరగా కోలుకొని తమ ఇళ్లకు వెళుతున్న విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, ఏసమస్య వచ్చినా మేమున్నామని, అన్నివిధాల ఆదుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. గురుకుల పాఠశాలకు అవసరమైన ఆర్.ఓ ప్లాంట్ సిద్ధమైందని, కొత్తమరుగుదొడ్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇంకా ఇతర సదుపాయాలు, మౌలిక వసతులు అవసరమైతే కల్పిస్తామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, చదువుతో పాటు పరిశుభ్రత పాటించాలని సూచించారు. పరిశుభ్రత లోపంతోనే అనారోగ్యానికి గురవుతారని, కావున ప్రతి ఒక్కరూ భోజనానికి ముందు, తదుపరి, అలాగే మరుగుదొడ్లు వినియోగం తదుపరి సబ్బుతో చేతులను శుభ్రపరచుకోవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చి వడగట్టిన నీటినే తాగాలని విద్యార్థులకు సూచించారు. ఇలా చేయడం వలన దాదాపు 90 శాతం వ్యాధులు రాకుండా నివారించవచ్చని అన్నారు. విద్యార్థులు పాఠశాలలో ఉన్నా, ఇంటి వద్ద ఉన్నా ఈ అలవాటును కచ్చితంగా పాటించాలని, మీతో పాటు మీ తల్లితండ్రులకు, స్నేహితులకు, బంధువులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇ.అప్పన్న, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్‌పై దాడి... రాజ్యాంగంపై దాడే...!

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గోగాయి మీద షూతో చేసిన దాడిని ఖండిస్తూ పార్వతీపురం ఆర్టీసీ బస్సు కాంప్లెక్స్ నుండి కోర్టు వరకు నిరసన ర్యాలీ రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో జరిగింది. చీఫ్ జస్టిస్ పైన దాడిని రాజ్యాంగంపై దాడి అని సిపిఎం పూర్వ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం. కృష్ణ మూర్తి అన్నారు. అన్నారు. సిబిఐ, ఈడి, ఎలక్షన్ కమిషన్‌లాగే న్యాయవ్యవస్థను బెదిరించి లొంగదీసుకునే కుట్రలో భాగంగా మతోన్మాద శక్తులు ఈ దాడికి దిగాయని కృష్ణమూర్తి చెప్పారు. లౌకిక ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని మతోన్మాదుల నుండి రక్షించుకోవాలని చెప్పారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అఖిల్ తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుమ్మ రైతు సేవా కేంద్రంలో దొంగతనం

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం మండలం గుమ్మ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో దొంగతనం జరిగిన సంఘటన కలకలం రేపింది. కేంద్రం తాళాలు పగలగొట్టి లోపల ఉన్న కంప్యూటర్ సిస్టమ్‌ను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకుపోయారు. సోమవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. మంగళవారం ఉదయం కేంద్ర సిబ్బంది కార్యాలయానికి చేరుకున్నప్పుడు తాళాలు పగిలి ఉండటం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దొంగలు కంప్యూటర్‌తో పాటు మౌస్, కీబోర్డ్ వంటి పరికరాలు కూడా ఎత్తుకుపోయినట్లు తెలిపారు. ఈ ఘటనపై కురుపాం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామస్తులు రైతు సేవా కేంద్రంలో భద్రతా చర్యలు బలోపేతం చేయాలని కోరుతున్నారు.

## 140 మంది గురుకుల పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉంది
**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి**

విశాలాంధ్ర-పార్వతీపురం : అనారోగ్యానికి గురైన కురుపాం గురుకుల పాఠశాలలోని 140 మంది విద్యార్థుల ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి తెలిపారు. 140 మందిలో 57 మందిని మెరుగైన వైద్యం కొరకు విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించడం జరిగిందని, మిగిలిన 83 మంది విద్యార్థులు పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం అందరి ఆరోగ్యం మెరుగ్గా ఉన్నట్లు విశాఖపట్నం కేజీహెచ్, పార్వతీపురం జిల్లా ఆసుపత్రి వైద్యులు ధ్రువీకరించినట్లు కలెక్టర్ చెప్పారు. పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 83 మందిలో 16 మందిని ఆసుపత్రి నుంచి మంగళవారం ఉదయం డిశ్చార్జ్ చేసి వారి గృహాలకు పంపినట్లు వివరించారు. మిగిలిన విద్యార్థుల ఆరోగ్యం కూడా బాగానే ఉందని, అయితే వారి ఆరోగ్య స్థితిగతులను గమనించి, త్వరలోనే డిశ్చార్జ్ చేయనున్నట్లు వైద్యులు తెలిపారని కలెక్టర్ వివరించారు. ఆయనతో పాటు జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ వైశాలి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం.నాయక్ సందర్శన

విశాలాంధ్ర-పార్వతీపురం : కురుపాం గిరిజన బాలికల గురుకులంలో ఇద్దరు విద్యార్థులు మృతి, పలువురు విద్యార్థులు కలుషితమైన నీటిని తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతిని తెలుసుకున్న రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎంఎం నాయక్ మంగళవారం కురుపాంలోగల గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించారు.గురుకుల పరిసరాలను, చుట్టూ ఉన్న వాతావరణాన్ని, బోజనశాలను, స్టాక్ గదిని, మరుగుదొడ్లు, పిల్లలు వాడేనీటిని, డార్మిటరీ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో, ఉపాధ్యాయ సిబ్బందితో మాట్లాడి వివరాలను తెలుసు కున్నారు. పిల్లల అనారోగ్యానికి కారణాలు, వైద్య సేవలు గూర్చి ఆరా తీశారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యదర్శితోపాటు ప్రభుత్వ విప్ టి.జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, మాజీ ఎమ్మెల్యే జయరాజ్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కారు, ద్విచక్ర వాహనం ఢీ... తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-సీతంపేట: మండల తహసిల్దార్ శ్రీకన్యకు చెందిన కారు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో కారు ప్రమాదం తృటిలో తప్పింది. తహసీల్దార్ విధి నిర్వహణలో భాగంగా మంగళవారం పొల్ల గ్రామాలలో రెవెన్యూ పనులపై సందర్శించి తిరుగు ప్రయాణంలో సీతంపేట కార్యాలయానికి వస్తుండగా దేవనాపురం సమీపంలో ద్విచక్ర వాహనం కారు ఢీకొనడంతో తాసిల్దార్ కారు ముందు భాగం నుజ్జు అయిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా పైడితల్లమ్మ పండుగ

విశాలాంధ్ర -సీతానగరం: మండలంలోని సీతానగరం సుంకరివీధిలోగల పైడితల్లమ్మవారి గుడివద్ద మంగళవారం శ్రీశ్రీశ్రీ పైడితల్లిఅమ్మవారి పండుగను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా సుంకరి వీధిలో, కమలాతోటలో మేళ తాళాలతో ఆరుఘటాలతో ఊరేగింపుచేసి అంతా కలిసికట్టుగా గుడివద్దకు చేరుకొని అమ్మవారికి చీర పసుపు కుంకుమ గాజులు చూపి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.రెండేళ్లకు ఒకసారి పండుగని చేస్తామని పిన్నింటి కుటుంబ సభ్యులు తెలిపారు.ఈకార్యక్రమంలో పిన్నింటి కుటుంబ సభ్యులు, సుంకరి వీధిలో, కమలాతోటలో మహిళలు,పెద్దలు, యువతీ యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## పేదరిక నిర్మూలనే... కూటమి లక్ష్యం
**జీసీసీ, ఆర్టీసీ చైర్మన్లు శ్రావణ్‌కుమార్, దొన్నుదొర**

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : రాష్ట్రంలో పేదరిక నిర్మూలనయే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చిందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ శ్రావణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రం దుంబ్రిగుడలో ఆర్టీసీ రీజియన్ చైర్మన్, అరకు నియోజకవర్గ ఇన్చార్జి దొన్నుదొరతో కలిసి దుకాణాల చెంత కరపత్రాలను పంచుతూ సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంతో కూటమి శ్రేణులతో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. దేశ వ్యాప్తంగా జీఎస్టీ తగ్గింపు శుభ పరిమాణమన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ బహుమతిని ఇచ్చిందన్నారు. సబ్బులు, ఉప్పు, నూనె వంటి సరకుల వరకు జీఎస్టీ తగ్గడంతో పేద ప్రజలు సంతోషిస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీ మాయ మాటలు నమ్మొద్దన్నారు. ఆర్టీసీ రీజియన్ చైర్మన్ దొన్నుదొర మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలతో వ్యవసాయ రైతులకు మేలు చేకూరిందన్నారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రతి కుటుంబానికి రూ. 15 వేలు ఆదా అయ్యిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ముందడుగు వేసిన కూటమి ప్రభుత్వం, ఆటో డ్రైవర్ల సేవలో వారికి ఆర్థికంగా ఆదుకుందన్నారు. ప్రతి గిరిజన కుటుంబాల చెంతకు సంక్షేమం, అభివృద్ధిని తీసుకెళ్లడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం, ఎంపీటీసీ సభ్యురాలు గీత, తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు సుబ్బారావు, మాజీ ఎంపీపీ దన్నెరావు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## ఆంధ్రా నుండి తెలంగాణకు ఇసుక అక్రమంగా తరలింపు

విశాలాంధ్ర-ఎటపాక : యటపాక మండలం గుండాలలో ఇసుక ర్యాంపు నుండి ఇసుకని తరలించి ఆంధ్రా చివరి ప్రాంతం మేడివాయి గ్రామంలో పగలు అంత డంప్ చేసుకొని అక్రమంగా తెలంగాణ ప్రాంతంకి తరలిస్తున్నారనీ, అక్రమ ఇసుక అధికారుల కనుసన్నలలో జరుగుతుందని, గతంలో అధికారులకు తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్ళమని, అయిన ఇంతవరకు అధికారులూ ఎవ్వరు పట్టించుకోలేదనీ, ఇకనైన ఈ అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని తహసీల్దార్ మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమం జనసేన మండల అధ్యక్షుడు మారసు గంగాధర్, యూత్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు గోవింద్ వెంకట్, ఎల్ల లోకేష్, మండల కమిటీ సభ్యుడు రాపోలు కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు నియామక పత్రాలు అందజేసిన ఐటిడిఏ పిఓ

విశాలాంధ్ర-చింతూరు : ఇటీవల జరిపిన ఇంటర్వ్యూలలో ఎంపిక కాబడిన ఆశా కార్యకర్తలకు నియామక పత్రాలు చింతూరు ఐటిడిఏపీవో శుభం నొక్వాల్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్ మాట్లాడుతూ గ్రామాల్లో తమ విధులను బాధ్యతతో నిర్వహించాలని. గ్రామ ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు కృషి చేయాలని అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సరైన సలహాలు, సూచనలు ఇచ్చి వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేలా చర్యలు, తీసుకోవాలని కొత్తగా నియమించబడిన ఆశా కార్యకర్తలకు సూచించారు.

## హోసన్నా పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్‌లో చోటు

విశాలాంధ్ర-అడ్డతీగల : హెూసన్నా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు మరోసారి ప్రతిభ చాటారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి అండర్-14 ఫుట్‌బాల్ సెలెక్షన్స్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ జట్టులో ఎంపికయ్యారు. వీరిలో నాలుగు మంది బాలురు, ఒక బాలిక ఉన్నారు.గొల్లోరి సమీర, గొల్లోరి జగబంద్, బేలెమ్ జవతేజ, పాంగి నరసయ్య అండర్-14 బాలురు జట్టులో చోటు దక్కించుకోగా, భీమరాజు అంజలి అండర్-14 బాలికల జట్టుకు ఎంపికయ్యారు. ఈవిజయానికి స్కూల్ పి.ఇ.టి. కంచు సువర్ణ సుందరంను విద్యార్థులు అభినందించారు. ఆయన మార్గదర్శకత్వంలో కష్టపడి సాధించిన ఫలమిదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ శ్రీ బి. కృపారావు మాట్లాడుతూ, "పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం, వారిని విద్యతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చేయడం హెూసన్నా పాఠశాల ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. డీన్ ఎం. ధన సందీప్, ప్రిన్సిపల్ శ్రీమతి ఎల్. మృధుహాసిని, బేస్ సంస్థ డైరెక్టర్ శ్రీ డేనియల్ సందీప్ గారు ఎంపికైన విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## చెరువులో నిర్మించిన మూడు అక్రమ నిర్మాణాలు తొలగింపు

విశాలాంధ్ర-జీకే వీధి : పేదవలస గ్రామంలో చెరువు స్థలంలో నిర్మించిన మూడు అక్రమ నివాస గృహాలు నిర్మాణాలను రెవెన్యూ అధికారుల ఆర్ఐ, వీఆర్వో ఆధ్వర్యంలో తొలగించడం జరిగిందని జీకే వీధి తహసిల్దార్ హెచ్.అన్నాజీరావు అన్నారు. జెసిబితో అక్రమ నివాస గృహాల నిర్మాణాలను తొలగించారు. పాత పంచాయతీ భవనంలో ప్రస్తుతం మూడు నెలల వరకు ఈ కుటుంబాలు ఉండేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, వీఆర్వో వి సత్యమణి పాల్గొన్నారు.

## పేదవలస క్లస్టర్ డ్వాక్రా సంఘాలకు రూ.2.20 కోట్ల రుణాలు మంజూరు
**ఇండియన్ బ్యాంక్ మేనేజర్ టిపి జీవన్**

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని పెదవలస పంచాయతీ రైతు సేవా కేంద్రంలో ఇండియన్ బ్యాంక్ మేనేజర్ టీ పి జీవన్, వెలుగు ఏపీఎం సూర్యారావు, పెదవలస సిసిఏ సత్యాబాబు ఆధ్వర్యంలో 16 డ్వాక్రా సంఘాల గ్రూపు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇండియన్ బ్యాంక్ మేనేజర్, వెలుగు ఏపీఎంతో పాటు కూటమి నాయకులు సమక్షంలో పెదవలస, లక్కవరపుపేట పంచాయితీ పరిధిలో 16 డ్వాక్రా సంఘాల గ్రూపు సభ్యులకు 2 కోట్ల 20 లక్షల రూపాయలు బ్యాంకు రుణాలు మంజూరు చేసి విడుదల చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ టి పి జీవన్ మాట్లాడుతూ గత సంవత్సరం కాలంగా 6 కోట్ల రూపాయలు లోన్లు మంజూరు చేయడం జరిగిందని, గ్రూప్ సభ్యులు లోన్లు తీసుకొని చెడు ఖర్చులు చేయకుండా, కుటుంబ పోషణ, చిన్నవ్యాపారాలు చేసుకోవాలని, పిల్లల ఉన్నత చదువులకు ఉపయోగించుకోవాలన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించేలా డ్వాక్రా సంఘాలు ముందు ఉండాలని ఆయన కోరారు. అలాగే గ్రూప్ సభ్యులు రుణాలు సక్రముగా నెలనెల కడితే వ్యక్తిగత రుణాలు రెండు లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ టి పి జీవన్, ఫీల్డ్ అసిస్టెంట్ శశి కుమార్, పేదవలస సి సి సత్యబాబు, రాజబాబు, కూటమి నాయకులు వైస్ ఎంపీపీ చప్పగిడ్డ ఆనందరావు, వీరోజి త్రిమూర్తులు, కంకిపాటి శ్రీరాములు, పంద్ర నూకరాజు, కంకిపాటి గిరిబాబు, పోతరాజు మోహన్ రావు, కుమారి, గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటిడబ్ల్యూఓ ప్రిన్సిపాల్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలి
**గొమ్మంగి మినీ గురుకులం పాఠశాలను సందర్శించిన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం**

విశాలాంధ్ర-పెదబయలు : ఏపిడబ్ల్యుఓ మినీ గురుకులం ప్రిన్సిపాల్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని అరకు నియోజకవర్గం శాసనసభ్యులు రేగం మత్యలింగం డిమాండ్ చేశారు. మంగళవారం పెదబయలు మండలంలోని గోమంగి గురుకుల పాఠశాలను స్థానిక నాయకులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సెలవులు పూర్తి అయినా కూడా పాఠశాలకు ఐదు శాతం కూడా విద్యార్థులు హాజరు కాలేదని అసహనం వ్యక్తపరిచారు విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలిస్తే, హాజరు కూడా నమోదు చేయడం లేదని తెలియడంతో మండిపడి,ఇంత వరకు పిల్లలు స్కూల్‌కి ఎందుకు రాలేదని ప్రశ్నించారు పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య 207 మంది అయితే మంగళవారం, కేవలం 16 మంది విద్యార్థులు మాత్రమే హాజరవ్వడం ఏంటని మండిపడ్డారు. దసరా సెలవులకు ముందు పిల్లలను గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కొట్టడంతో పిల్లలు బయపడి పాఠశాల నుండి రాత్రివేళ వెళ్లిపోవడం జరిగిందని విషయం వారి తండ్రులకు చెప్పడంతో, పిల్లలను పాఠశాలకు పంపించడానికి తల్లిదండ్రులు భయపడు తున్నారని అన్నారు గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్‌పై తక్షణమే చర్యలు తీసుకుని, వేరే పాఠశాలకు బదిలీ చేయమని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారని, స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు అప్పటికప్పుడు ఎమ్మెల్యే మత్యలింగం స్పందించి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ అలాగే డిడికి ఫోన్లో విషయాన్ని తెలిపి, ఏటిడబ్ల్యూఓ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను బదిలీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మరల ఇలాంటి అంశాలు పునరృతం కాకుండా చూడాలని కలెక్టర్‌ని కోరారు ఈ కార్యక్రమంలో వైసీపీ పెదబయలు మండల పార్టీ అధ్యక్షుడు మజ్జి చంద్రు బాబు నాగరాజు, వంతల అప్పారావు, దాసుబాబు ఎంపిటిసిలు అప్పారావు, మన్మధరావు కొమ్మ బాలరాజు మచ్చ కొండబాబు వంతల దాసుబాబు, కామేశ్వరరావు, బొంగరం నాగంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మారేడుమిల్లిలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మండల వాల్మీకి అధ్యక్షులు గొర్లె అనుదీప్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ మొట్ట మొదటి అధికవి వాల్మీకి అని, రామాయణం రచించిన ఋషి వాల్మీకి అని,అయన అడుగు జడలో నడవాలని యువత కి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రములో మాజీ ఎంపీటీసీ గొర్లె అనీల్ ప్రసాద్ (బాబీ), మండల వాల్మీకి కమిటీ నాయకులు దూడ సువర్ణ కర్ణ కుమార్, లక్కొండ పాల్ బుజ్జిలక్కొండ దావీదు, దూడ బ్రహ్మాజీ, గడుతూరి కిషోర్ కుమార్, సువర్ణ రాజు, పరమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక : గౌరిదేవిపేట వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్ ఉలవలు శివకనకరాజు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ గుజ్జుల మంగతాయారు చేతుల మీదుగా వాల్మీకి జయంతులు జరిగాయి. ఈ కార్యక్రమంలో గౌరిదేవి పేటగ్రామ పెద్దలు అమరవు రాము గొల్లపల్లి అప్పలస్వామి హరి శ్రీనివాసరావు, మల్లా పద్మారావు, ఉలవల శివరామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వాగులో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-ఎటపాక : ప్రమాదవశాత్తు వాగులో పడి ఒకరు మృతిచెందిన ఘటన ఎటపాక మండలం తోటపల్లిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం అదే గ్రామానికి చెందిన నక్కా ప్రసాద్ అనే వ్యక్తి తోటపల్లి వాగు సమీపంలో వాగు దాటి తమ పాడి గేదె అవతలి ఒడ్డుకు వెళ్లడంతో దాన్ని తీసుకొని వద్దామని వాగులోకి దిగి గేదెను మళ్లించే క్రమంలో లోతుగా వెళ్ళి ప్రమాద శాస్తు వాగులో మునిగి మృతిచెందాడు. ఈ కేసును దర్యాప్తు చేపడుతున్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడిని ఖండించాలి

విశాలాంధ్ర-సీలేరు : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్‌పై న్యాయవాది రాజేష్ దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కారే శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఖజురహెూలోని విష్ణు విగ్రహం పునరుద్ధరణపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలపై కోపం పెంచుకున్న న్యాయవాది రాజేష్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి యత్నించడం శోచనీయమన్నారు. ఇలాంటి సంఘటనలు చూస్తుంటే మనం ఏ నాగరిక సమాజంలో ఉన్నామో అర్థం కావడం లేదని ఆవేదన చెందారు. రాజేష్ వంటి ఉన్మాదులను చట్టపరంగా తీవ్రంగా శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయవాదిపై దాడికి యత్నించడం అంటే న్యాయ వ్యవస్థపై దాడి చేసినట్లే భావించాలని, రాజేష్ వంటి వ్యక్తులు సభ్య సమాజంలో నివసించడానికి అర్హులు కారని, ప్రజాస్వామ్య వాదులందరూ ఈ దాడిని ఖండించాలని తెలిపారు.

## డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జునని కలిసిన మండల పిఎసిఎస్ చైర్మన్లు

**విశాలాంధ్ర-సీతానగరం** : మండలంలోని అంటిపేట, గుచ్చిమి, తామరఖండి, గాదెలవలస, జగ్గునాయుడుపేట సహకార సంఘంల అధ్యక్షులు యాంద్రాపు భాస్కరరావు, బూరాడ చిరంజీవి, యామల శ్రీరాములునాయుడు, వెంకటనాయుడు, రామకృష్ణలు జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ కిమిడి నాగార్జునను మంగళవారం మర్యాద పూర్వకముగా కలిసారు. అమ్మతల్లి పండుగకు డిసిసిబి చైర్మన్ ఆహ్వానించడంతో తామంతా వెళ్ళినట్లు వారు తెలిపారు.

## పొట్ట దశలో పొటాష్ ఎరువులు తప్పనిసరిగా వేయాలి

**విశాలాంధ్ర-పాచిపెంట** : రైతులు కేవలం యూరియా మీద మాత్రమే ఆధారపడకుండా పంటకు కావలసిన నత్రజని భాస్వరం మరియు పొటాష్ ఎరువులను సమతోకంలో వాడాలని లేనియెడల పోషక లోపాలు ఏర్పడి దిగుబడి తగ్గుతుంది అని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. మోసూరు గ్రామంలో వి ఏ ఏ ఎల్ దుర్గా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మాట్లాడారు.సందర్భంగామాట్లాడుతూ రైతులు పొటాష్ ఎరువులు రెండు దఫాలుగా వేసుకోవాలని మొదటిసారి దమ్ములో 15 కిలోలు రెండవసారి చిరు పొట్ట సమీపిస్తున్న దశలో 15 కిలోలు వేసుకోవడం వలన చీడపీడలు తట్టుకునే శక్తి పంటకు వస్తుందని అలాగే గింజల బరువు నాణ్యత బాగా పెరుగుతాయి అని తెలిపారు . యూరియాను మూడు దశలలో వరి పంటకు 25 కిలోల చొప్పున మొక్కదశ పిలక దశ చిరు పొట్ట దశలో వేసుకోవాలని భాస్వరం మరియు కాంప్లెక్స్ ఎరువులను కేవలం దుక్కిలో లేదా దమ్ములో మాత్రమే వేసుకోవాలని తెలిపారు రైతులందరూ ఈ పంట నమోదు చేసుకోవాలని పంట నష్టాలకు వ్యవసాయ రుణాలకు పంటల బీమా పథకాలకు మద్దతు ధరతో పంటల కొనుగోలుకు ఈ పంట అవసరమని తెలిపారు. అనంతరం క్షేత్ర సందర్శన చేసి వరి పంటకు ఆకుముడత పురుగు మరియు సుడిదోమ ఉన్నట్లుగా గుర్తించారు వీటి నివారణకు ఎసిఫేట్ లేదా కార్తాఫ్ హైడ్రోక్లోరైడ్ లేదా చెస్ వంటి మందులను పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఎలాంటి ఖర్చు లేకుండా కేవలం తూటికాడ కషాయం ద్వారా దోమపోటును సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు అనంతరం సిఆర్పి తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో జిల్లేడు ద్రావణం తయారు చేయించారు ఈ జిల్లేడు ద్రావణం లో అనేక పోషకాలు ఉంటాయని రసాయన ఎరువులైన పొటాష్ వంటివి బస్తా 18 పైగా ఉంటుందని ఎలాంటి ఖర్చు లేకుండా జిల్లేడు గ్రామం ద్వారా పంటకు మంచి పొటాషియం అందించవచ్చని తెలిపారు.

## ఒకే సమావేశం... ఇద్దరు చైర్ పర్సన్లు

**- ఒక గంట చైర్‌పర్సన్‌గా ఉమామహేశ్వరి**
**- కొత్తవరవడికి తెరలేపిన టిడిపి**

**విశాలాంధ్ర-పార్వతిపురం టౌన్** : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం పాలకవర్గ సాధారణ సమావేశం చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి అధ్యక్షతన సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో ఒక అసాధారణ సంఘటన చోటుచేసుకుంది. అజెండా లోని అంశాలను చదువుతున్న సందర్భంలో అధికార పార్టీకి చెందిన పాలకవర్గ సభ్యులు కొందరు సమావేశంలో గందరగోళం చేయడంతో చైర్పర్సన్ గౌరీశ్వరి సమావేశం నుంచి బయటకు వెళ్లిపోవడంతో శాసనసభ్యుల సూచనల మేరకు మున్సిపల్ కమిషనర్ జే శ్రీనివాసరాజు పర్యవేక్షణలో మెజార్టీ కౌన్సిల్ సభ్యులు సూచించిన మేరకు చైర్ పర్సన్‌గా మంత్రి ఉమామహేశ్వరిని ఎన్నుకున్నారు. ఈమేరకు సమావేశాన్ని కొనసాగించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మాట్లాడుతూ ఈ సమావేశానికి మున్సిపల్ చైర్పర్సన్ వాక్ అవుట్ చేయడంతో మున్సిపల్ నిభందన ప్రకారం ఒక గంటపాటు చైర్ పర్సన్‌గా మంత్రి ఉమామహేశ్వరిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. గత వైసిపి పాలన ఐదేళ్లలో మున్సిపల్ చైర్ పర్సన్ అభివృద్ధి పనులు కోసం ఒక్క అనుమతి కూడా ఇవ్వలేదని, దీనివల్ల వార్డుల్లో అనేక సమస్యలు పేరుకు పోయాయన్నారు.ఈరోజు జరిగిన సమావేశంలో ఒక గంటపాటు ఎన్నికైన చైర్పర్సన్ మంత్రి ఉమామహేశ్వరి పట్టణంలో నాలుగు సీసీ రోడ్లు, 3 కాలువలు నిర్మాణం, ఇతర అభివృద్ధి పనుల కోసం అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఉమామహేశ్వరి చైర్పర్సన్‌గా గంటపాటు కూర్చున్న వ్యవధిలో మున్సిపాలిటీకి 60 లక్షల రూపాయల అభివృద్ధి నిధులను తీసుకురావడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వ్యక్తి వాకౌట్ చేసి వెళ్లిపోవడం సరైన పద్ధతి కాదని, గత మూడు సమావేశాలకు చైర్పర్సన్ బోను గౌరీశ్వరి ఇదే మాదిరి వాకౌట్ చేశారని, వైసిపి ప్రజా ప్రతినిధులకు ఇది అలవాటుగా మారిందని అన్నారు. వచ్చే సమావేశంలో కూడా ఆమె వాకౌట్ చేస్తే ఆ సమావేశంలో మంత్రి ఉమామహేశ్వరి చైర్పర్సన్ గా కొనసాగుతారని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, పాల్గొన్నారు.

## చట్టి గ్రామ పంచాయతీ మౌలిక సమస్యలపై దృష్టి సారించాలి

**మండల టిడిపి అధ్యక్షులు జమాల్ ఖాన్**

**విశాలాంధ్ర-చింతూరు** : చట్టి గ్రామపంచాయతీలో పేరుకుపోయిన మౌలిక సమస్యలపై తెలుగుదేశం కార్యకర్తలు గ్రామ కమిటీ ప్రతినిధులు దృష్టి సారించాలని ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేలా ప్రజల మధ్యనే ఉండి పరిష్కరించే దిశగా పనిచేయాలనీ చింతూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ చట్టి లో జరిగిన గ్రామసభలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మరం భాస్కర్ల ఆదేశానుసారం గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని ఈ సభల్లో గ్రామాల్లోని త్రాగునీటి సమస్య రోడ్ల డ్రైన్లు వీధిలైట్లు ఇతర వ్యక్తిగత ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని అన్నారు. సభను ఉద్దేశించి హాజరైన చట్టి గ్రామ ప్రజలు తమ గ్రామంలో రోడ్లు సరిగా లేవని వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయకపోవడంతో చీకటి పడితే అంధకారం నెలకొంటుందని. త్రాగునీటి సమస్య కూడా తీవ్రంగా ఉందన్నారు. వితంతు వృద్ధాప్య పింఛన్లు కూడా కొందరికి అందడం లేదని సాంకేతిక కారణాలతోనే నేటికీ పింఛన్దారులు అర్హత ఉండి కూడా పొందలేకపోతున్నారని వారి సమస్యను పరిష్కరించాలని వరదలతో నష్టపోయిన పంటలకు పూర్తి స్థాయిలో పరిహారం అందించాలని. వరదలు సంభవించినప్పుడు పోలవరం వద్ద 36 అడుగుల నీటి మట్టానికే తమ గ్రామం మొత్తం ముంపునకు గురి అవుతుందని 41.15 కాంటూరు స్థాయిలో వరద వచ్చి ఉంటే గ్రామం మొత్తం కనుమరుగు అవుతుందని అటువంటి సమస్య ఉన్నప్పటికీ 41.15 కాంటూరులో చట్టి గ్రామం పొందుపరచక పోవడంతో పంచాయతీ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని మొదటి ప్రాధాన్యత క్రమంలో చట్టి గ్రామాన్ని కూడా చేర్చి వీరాపురం గిరిజన గ్రామాన్ని కూడా ముంపులోనే పరిగణించాలని ప్రజలు తెలిపారు. దీనికి సమాధానంగా అధ్యక్షుల వారు మాట్లాడుతూ ఈ విషయంపై సంబంధిత మంత్రులకు ఇప్పటికే దరఖాస్తు రూపేనా పత్రాలు తయారు చేయడం జరిగిందని త్వరలో వాటిని మంత్రుల వారికి శాఖాల వారీగా పంపించడం జరుగుతుందని తెలిపారు. చట్టి గ్రామంలోని వీధిలైట్లు రోడ్లు త్రాగునీరు సమస్యను తప్పకుండా సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తానని గ్రామసభలో వెల్లడించారు. అధ్యక్షులు వారు ఇచ్చిన హామీకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సభలో కమిటీ అధ్యక్షులు కుంజ కన్నయ్య, కార్యదర్శి దానియ వెంకటేశ్వర్లు. నాయకులు తుర్రం ముత్తయ్య, తుర్రం బాబురావు. అప్పయ్య. మాజీ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి,మాజీ మండల అధ్యక్షులు ఎండి జహంగీర్, అజం వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పి సాల్మన్ రాజు, ఆసిఫ్, ఓబులనేని నరసింహారావు, జంగం నరసింహం, సునీత లక్ష్మి పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల మరణాల నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలి

**విశాలాంధ్ర-బెలగాం** : పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు పరిధిలోని గిరిజన సంక్షేమ విద్యా సంస్థల్లో ప్రతీ సంవత్సరం పదుల సంఖ్యలో గిరిజన విద్యార్థుల మరణాలు జరుగుతున్నాయని కానీ ఎటువంటి శాశ్వత నివారణ చర్యలు తీసుకోవడం లేదని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం పార్వతీపురం వచ్చిన గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ ఎం.ఎం. నాయక్ ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు 13మంది గిరిజన విద్యార్థులు మృతి చెందారని అందులో గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు 9మంది, గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కురుపాం విద్యార్థులు ఇద్దరు, కొమరాడ, సాలూరు కెజిబివిలలో ఒక్కొక్క గిరిజన విద్యార్థి చనిపోయారన్నారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కురుపాంలో సురక్షిత తాగునీరు మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారని అందులో ఇప్పటికే ఇద్దరు విద్యార్థులు మృతి చెందారని వివరించారు. ఈ పాఠశాలలో సరిపడా తరగతి గదులు లేవని, ఫ్యాన్లు, లైట్లు లేవని, కిటికీలకు మెస్ లు లేవని, వాడుక నీరు బయటకు వెళ్లే డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని అందువలన నీరు కలుషితం అవ్వడం, ఇదే నీరు వంటకు ఉపయోగించి ఉండవచ్చునని ఈ కోణం కూడా పరిశీలన చేయాలని కోరారు. అలాగే 611 మంది విద్యార్థులకు ఒకే ఎఎన్ఎం వైద్య సేవలు చేయడం సాధ్యం కాదు కనుక మరో ఎఎన్ఎం ను నియమించాలని, అలాగే మృతి చెందిన గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులకు కనీసం 5 లక్షలకు తగ్గకుండా పరిహారం చెల్లించాలని, కురుపాం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మృతి చెందిన ఒక విద్యార్థి అయిన పువ్వల అంజలి తల్లికి ఉద్యోగం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇప్పటివరకు చనిపోయిన గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు పరిహారం చెల్లించాలని కోరారు. ఆసుపత్రుల్లో వైద్యం కోసం చేరిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రతీ గిరిజన సంక్షేమ శాఖ విద్యా సంస్థల్లో మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు పెంచి పౌష్టికాహారం అందించాలని కోరారు. గిరిజన విద్యార్థుల మరణాల నివారణకు శాశ్వత నివారణ చర్యలు తీసుకోవాలని, అలాగే గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహాల్లో ఎఎన్ఎం లను నియమిస్తామని, మొదటి సంతకం పెట్టామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి చేసిన ప్రకటనకు అనుకూలంగా వెంటనే ఎఎన్ఎంల నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పర్యవేక్షణకు జిల్లా, లేదా ఐటిడిఎ స్థాయిలో ఒక అధికారిని నియమించాలని పార్వతీపురం ఐటిడిఎకు రెగ్యులర్ డిడి, పిఓలను నియమించాలని కోరారు.

## తమ సేవలను అందించిన ఉపాధ్యాయులకు సన్మానం

**ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ**

**విశాలాంధ్ర-సీతంపేట:** ఐటీడీఏ పరిధిలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే చేతుల మీదగా ప్రశంసా పత్రాలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులలో కంటే గౌరవమైనదని పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ అన్నారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం సీతంపేట ఐటిడిఏలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అంశాల పట్ల కూడా అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేది ఉపాధ్యాయులేనన్నారు. ఉపాధ్యాయులు నిజాయితీ, నిబద్ధతతో తమ విధులను నిర్వర్తిస్తే విద్యార్థుల భవిష్యత్తు బంగారుమయం అవుతుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎంతో ఓపిక, పట్టుదల ఉంటుందన్నారు. గిరిజన ప్రాంతాల్లో తమ సేవలందిస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలని సూచించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ సందర్భంగా సీతంపేట ఐటిడిఏ పరిధిలోని ఉత్తమ ప్రతిభ కనబరిచిన 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసి షీల్డ్, ప్రశంసా పత్రమును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, డీడీ అన్నదొర, డిప్యూటీ డిఈవో జి.రామ్ మోహనరావు, ఐటిడిఏ పరిపాలనాధికారి వి.సునీల్, ఏఎంసీ చైర్మన్ బిడ్డిక. సంధ్యారాణి, హిమరిక. పవన్, ప్రసాద్, పీఎంఆర్సి సిబ్బంది, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరహాలమ్మకి నివాళులర్పించిన కిమిడి

**విశాలాంధ్ర-పాలకొండ** : పార్వతీపురం మన్యం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల పర్యవేక్షణ అధికారి ప్రముఖ వైద్యులు గొర్లె నాగభూషణరావు మాతృమూర్తి గొర్లె వరహాలమ్మ,ఇటీవల స్వర్గస్తులైనారు విషయం తెలుసుకున్న మాజీ మంత్రి టిడిపి అగ్రనాయకుడు చీపురుపల్లి శాసనసభ్యుడు కిమిడి కళావెంకట్రావు మంగళవారం వండువ గ్రామంలో వరహాలమ్మ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు,ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు జాడ శ్రీధర్ కరణం వరహాల నాయుడు సుధాకర్ వాకమూడి అనిల్ గొర్లె సూర్యనారాయణ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో పైడితల్లి అమ్మవారి పండుగకు 30 ఆర్టీసీ బస్సులు

**విశాలాంధ్ర-పార్వతీపురం** : విజయనగరం పైడితల్లి అమ్మవారి జాతర సందర్భంగా భక్తులకొరకు పార్వతీపురం నుంచిజిల్లా నుంచి మూడు డిపోల నుండి 30 బస్సులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ఒకప్రకటనలో తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాలోని ప్రజల ఆరాధ్య దైవంగా బావించే పైడితల్లమ్మ పండుగకు ప్రతీఏటా పెద్దఎత్తున బస్సులు నడిపే ఆర్టీసీఅధికారులు ఈఏడాది పూర్తిగా మరిచారు. భక్తులు, ప్రయాణీకులు పడేఇబ్బందులను జిల్లా కలెక్టర్ దృష్టికి పత్రిక ప్రతినిధులు తీసుకుని వెళ్లగా ఆయన వెంటనే డిపిటిఓతో మాట్లాడి పార్వతీపురం డిపో నుంచి 10బస్సులు, పాలకొండ నుంచి 12, సాలూరు డిపో నుంచి 8బస్సులు వేస్తున్నట్టు ప్రకటించారు. కలెక్టర్ ఆదేశాలతో గతేడాది కంటే 6బస్సులు అదనంగా ఆర్.టి.సి అధికారులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంగళవారం 30 బస్సులు, బుధవారం 12 బస్సులు నడుస్తాయని తెలిపారు.

## గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్, జేసీలు

**విశాలాంధ్ర-పార్వతీపురం** : గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి ఎం.మల్లికార్జున నాయక్‌ను జిల్లా కలెక్టర్ డా. ఎస్.ప్రభాకర రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయనకు పుష్పగుచ్చాలను అందించి స్వాగతం పలికారు. జిల్లాలోని కురుపాం గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఇద్దరువిద్యార్థులు మృతి, పలువురు ఆసుపత్రులలో చికిత్సపొందుతున్న సంఘటనలపై ఆయనకు అన్ని అంశాలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు వివరించారు. అనంతరం వారంతా కురుపాం గురుకుల పాఠశాలకు వెళ్ళారు.

## 104 ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

**విశాలాంధ్ర-బెలగాం** : పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇటీవల అనారోగ్యంకు గురై జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గిరిజన బాలికలను మంగళవారం కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ ట్రస్టు అధికారుల సహకారంతో ఆత్యవసర సమయంలో 104 వాహనాల ద్వారా వారి యొక్క స్వగృహాలకు చేర్చినట్లు 104 జిల్లా మేనేజర్ ఎస్. కృష్ణ తెలిపారు. జిల్లాలో అనారోగ్యంతో ఉన్న వ్యక్తులను కూడా అత్యవసర పరిస్థితుల్లో ప్రస్తుతం 104 వాహనాల ద్వారా కూడా చికిత్స పొందడానికి దగ్గరలో ఉన్న పిహెచ్సి మరియు జిల్లా ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని భవ్య సంస్థ ఆధ్వర్యంలో 104 వాహనాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య సిబ్బంది మరియు 104 సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ రైస్ కార్డులను రాష్ట్ర విప్ పంపిణీ



**విశాలాంధ్ర-కురుపాం** : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డ్‌లను రాష్ట్ర విప్ తోయక జగదీశ్వరి మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రైస్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సకాలంలో స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డ్ లబ్ధిదారులకు జీఎస్టీ తగ్గింపు వలన ఒక్కొక్క కుటుంబానికి 15,000 వరకు ఆదా అవుతుందని తెలియజేశారు. మనం వాడే నిత్యవసర వస్తువుల్లో జీఎస్టి బాగా తగ్గిందని అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి మనమందరం కృతజ్ఞతలు తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో డిఎస్‌ఓ బాల సరస్వతి, ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి, గరుగుబిల్లి ఎంపీపీ ఉరిటి రామారావు, స్టేట్ డైరెక్టర్ అంబటి రాంబాబు, గుమ్మలక్ష్మీపురం, కురుపాం టిడిపి మండల కన్వీనర్లు అద్దాకుల నరేష్, కె.వి.కొండయ్య, నాయకులు మద్రాపు పురుషోత్తంనాయుడు, భూషణరావు, సుఖేష్, రామకృష్ణ, కిషోర్, కడాయి, కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస తహసిల్దార్లు, రెవిన్యూ సిబ్బంది, సెల్స్ మెన్‌లు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ ధరల తగ్గింపుపై అవగాహన ర్యాలీ

**- నూతన జిఎస్టి ధరలకు అనుగుణంగా వర్తకులు విక్రయాలు జరపాలి...**
**- రాష్ట్ర జిసిజి చైర్మన్ శ్రావణ్‌కుమార్**

**విశాలాంధ్ర-దుంబ్రిగుడ** : కూటమి ప్రభుత్వం నూతన జిఎస్టి ధరలు తగ్గింపు చేయడంపై ఆర్టీసీ రీజినల్ చైర్మన్, అరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి దొన్నుదొర ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రం ప్రధాన సెంటర్లో అవగాహన ర్యాలీ చేపట్టి, కిరాణా, మెడికల్, పలు దుకాణాల్లో తిరుగుతూ జీఎస్టీ తగ్గింపు ధరలపై దుకాణదారులకు అవగాహనపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం జిఎస్టి ధరలను తగ్గించిందని చెప్పారు. తగ్గిననూతన జీఎస్టీ ధరలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి వివిధ రకాల వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు నష్టపోకుండా ఉండాలని చెప్పారు. వివిధ కిరాణా దుకాణాల్లో కొనుగోలు చేసేందుకు వచ్చిన వినియోగదారులకు కూడా దుకాణాల యజమానులు తగ్గిన జీఎస్టీ ధరలపై అవగాహన పరచాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టి 2.0 - సూపర్ సేవింగ్స్‌పై అవగాహనలు

**విశాలాంధ్ర-పార్వతీపురం** : ప్రభుత్వం ప్రకటించిన 2.0 సూపర్ జిఎస్టిబి సూపర్ సేవింగ్స్ విద్యారంగానికి,విద్యార్థులకు సూపర్ గిఫ్ట్ అని శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు. కళాశాలలో బి.ఎ, బి.కాం, బిఎస్సి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత విద్యా మండలి కమిషనర్ ఆదేశాల ప్రకారం గత వారం రోజుల నుండి అవగాహన కార్యక్రమాలతోపాటు పలు రకాల పోటీలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈజీఎస్టీ 2.0 సంస్కరణలు అన్నివర్గాల వారికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. విద్యార్థులకు ఆడియో, వీడియో ద్వారా 2.0 జి ఎస్టీ ఉపయోగాలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బలగ శాంతకుమారి, సీనియర్ లెక్చరర్ కె.రోజు, అధ్యాపకులు, ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమములో కళాశాల అధ్యాపకులు కొత్తాడ శంకరరావు, గుప్తా, ఎం.ఎల్లంనాయుడు, కె.శ్రీనివాసరావులు, ఎన్ సత్యనారాయణ, శంకరరావు, పల్లునరావు, వెంకటరమణ, బి..తిరుపతిరావు, వైకుంతరావు, ఎం.సౌజన్య, ఉమామల్లేశ్వరి, గౌరీ శంకర్రావు, టి.కిషోర్ కుమార్,నరేంద్ర, జగదీశ్వరరావు, హేమ సుందరరావు, డాక్టర్ శంకరరావు, గణేశ్ కుమార్, మాధవనాయుడు, నవీన్ కుమర్లు, ఎన్‌సిసి క్యాడెట్లు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, రెడ్ రిబ్బన్ క్లబ్ విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి జిల్లా ఎస్పీ నివాళి

**విశాలాంధ్ర-పార్వతీపురం:** జ్ఞాన సముపార్జనకు పరిమితి లేదని నిరూపించిన మహనీయుడు మహర్షి వాల్మీకి అని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి తెలిపారు.ఆదికవి, మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారంనాడు ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ ప్రధాన అతిథిగా హాజరై మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం భారతీయ సంస్కృతిలో అపూర్వస్థానం పొందిందని, ఆయన బోధనలు సత్యం, ధర్మం, న్యాయం, మానవతా విలువలను మనకు నేర్పాయని తెలిపారు సమాజం లో ప్రతి వ్యక్తి వాల్మీకి చూపిన మార్గాన్ని అనుసరించాలంటే నైతికత, సేవా భావం అవసరమన్నారు. పోలీస్ సిబ్బంది సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే మహర్షి వాల్మీకి చూపిన ధర్మపథం అనుసరించాల్సిన అవసరం ఉందని,ఆయనఆలోచనలు, బోధనలు నేటి యువతకు జీవన దిశా నిర్దేశం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిఐ రమణమూర్తి, సోషల్ మీడియా, సైబర్ సెల్ సిఐ శ్రీనివాసరావు, ఆర్ఐ రాంబాబు, శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ శంకరరావు, ఆర్ఎస్ఐలు, కార్యాలయంలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాల్మీకి నూతన విగ్రహ ప్రతిష్ట

**విశాలాంధ్ర-గంగవరం** : గంగవరం మండలం ఏటిపల్లి గ్రామంలో రామాయణం అనేది మానవాళికి ఒక మార్గదర్శకమని జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు గొర్లె చిన్న నారాయణరావు పేర్కొన్నారు. మంగళవారం గంగవరం మండలం ఏటిపల్లి గ్రామంలో నూతన వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు గొర్లె చిన్న నారాయణరావు , రంపచోడవరం మాజీ సర్పంచ్ వై నిరంజనీ దేవి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వప్న కుమారి, స్థానిక నాయకులు పల్లాల వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతన వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు గొర్లి చిన్న నారాయణరావు మాట్లాడుతూ ప్రపంచంలోనే రామాయణ గ్రంథం చాలా గొప్పదని ప్రతి మానవుడు వాల్మీకి రామాయణాన్ని చదివి వివిధ గిరిజన తెగలకు ఈ ప్రాంతంలో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వప్న కుమారి మాట్లాడుతూ వాల్మీకి రామాయణం త్రేతా యుగంలో వాల్మీకి మహర్షి రచించడం జరిగిందని ఆమె అన్నారు. వాల్మీకి విగ్రహ దాత గొర్లె భవాని శంకర్‌కి ముందుగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆమె అన్నారు. ఈ ప్రాంత గిరిజనులకు వాల్మీకి రామాయణం రచించిన మహర్షి విగ్రహాలు ఏర్పాటు చేయడంలో గొర్లె భవాని శంకర్ ఈ ప్రాంతంలోని కావలసిన వారికి విగ్రహాల ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. వాల్మీకి రామాయణం ప్రతి వ్యక్తి చదివి రానున్న తరాల వారికి బాటలు వేసే విధంగా వాల్మీకి రామాయణం అందరికీ తెలియజేసే బాధ్యత మనందరిపై ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్లె భవాని శంకర్, కుంజం వెంకటేశ్వర్లు దొర, జోడి మల్లికార్జున రావు దొర, జి బాబురావు, రాళ్ల గడ్డ అర్జున్, పూడి ఆదిలక్ష్మి, గొర్లె. నిశాంత్ ,సారపు పావని, అడ్డేది గిరిబాబు, కంచు సూర్యనారాయణ, గడుతూరి నాగేశ్వరరావు, తలారి రాజారత్నం, కొక్కుల రవికుమార్, చాడిలా తమ్మిరెడ్డి, మురళి ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు టిడిపి శ్రేణులకు జీఎస్టీపై అవగాహన సదస్సు

**- నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో వ్యాపారులు హాజరు కావాలని పిలుపు**
**- వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నకేశవనాయుడు**

**విశాలాంధ్ర-చింతపల్లి:** ఎన్డీఏ ప్రభుత్వం నూతనంగా జిఎస్టి సంస్కరణలు తీసుకొచ్చిన శుభ సందర్భంగా 17 రకాల స్లాబ్‌లో ఉండే జీఎస్టీ ని కేవలం రెండు రకాల స్లాబుల్లోకి తీసుకు రావడం శుభ పరిణామమని, ఈ జీ ఎస్టీ పై నేడు పాడేరు లో టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించ బడునని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్న కేశవ నాయుడు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు అత్యధికంగా ఉపయోగించే నిత్యావసరాలపై జీఎస్టీని భారీగా తగ్గించిన నేపథ్యంలో లిజీఎస్టి సంస్కరణలపై ఈ రోజు అవగాహన సదస్సు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు పాడేరులో తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులకు, వ్యాపారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అనంతరం పాడేరు పట్టణంలో వ్యాపారులతో ర్యాలీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో వ్యాపారులు హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**విశాలాంధ్ర-జియ్యమ్మవలస** : ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా మండలంలోని చిన మేరంగి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుని శ్రీదేవి అధ్యక్షతన

విద్యార్థులకు (మెంటల్ వెల్ బీయింగ్ -సెన్సిటైజేషన్ యాక్టివిటీ) ఈనెల 10వ తేదీన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని మానసిక ఆరోగ్యము మరియు సామాజిక శ్రేయస్సు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందీ ఈ కార్యక్రమంలోజిల్లా కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ రేవల్ల అనంత రావు ముఖ్య వక్తగా హాజరైన ఆయన విద్యార్థులకు మానసిక ఆరోగ్యం ఒత్తిడి నిర్వహణపై విలువైన సూచనలు సలహాలు ఇస్తూ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు ఆరోగ్యకరమైన మనసు భవిష్యత్తుకు దృఢమైన పునాది వంటిది అని అన్నారు. విద్యార్థులు చదువుపై ఉన్న ఒత్తిడిని ఎదుర్కొనాలంటే ప్రతిరోజు కొన్ని నిమిషాల పాటు యోగ, లోతైన శ్వాస తీసుకోవడం వదలడం వంటి అభ్యసనాలు చేసినట్లయితే మనసు ప్రశాంతంగా ఉండి దృష్టి చదువుపై కేంద్రీకృతం అవుతుందని విద్యార్థులకు తెలియచెప్పారు అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా ఉండేందుకుగాను మానసిక చైతన్య వ్యాయామం మరియు శ్వాస అభ్యసనాలు చేయించి వారిలో ఉత్సాహాన్ని నింపారు . ఈ కార్యక్రమం. పాఠశాల భోదన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**విశాలాంధ్ర-రాజవొమ్మంగి :** రాజవొమ్మంగి గ్రామం ప్రతిభ గిరిజన యువశక్తి సంఘం ఆధ్వర్యంలో రాజవొమ్మంగి వాల్మీకి నగర్లో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ముందుగా వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం వాల్మీకి రచనల గురించి పలువురు వ్యక్తులు పెద్దలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వజ్రపు అప్పారావు, వజ్రపు చిన్నబ్బాయి, దూరిపల్లి నాగరాజు మొల్ల ఈశ్వరరావు,బుడమ బాబురావు, వజ్రపు లవకుశల, రాంబాబు, కదుల్లా నూకరాజు, బారంగి శేఖర్, బుడమ రామకృష్ణ, బుడమ మహేష్, కదుల్లా అచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా క్రిష్ణమూర్తి నాయక్ నియామకం

**విశాలాంధ్ర-పాడేరు :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ డి.క్రిష్ణమూర్తి నాయక్‌ని పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా డిసిఎస్ఆర్ఓ ఎంఈజీఎంసి గుంటూరులో ఇదివరకు విధులు నిర్వహించారు. రెండు రోజులో ప్రస్తుత ఇంచార్జీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి విశ్వేశ్వర నాయుడు నుండి ఛార్జ్ తీసుకోనున్నట్లు కార్యాలయ సిబ్బంది ద్వారా సమాచారం. అలాగే పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ ఎన్ ప్రసాద్ నాయక్ నీ కూడా ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఆయన ఇదివరకు డి సి ఎస్ ఆర్ ఓ ఎం ఇ ఏ ఎం సి విశాఖపట్నంలో విధులు నిర్వహిస్తున్న ప్పటికి పదోన్నతి కలుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది చేసింది. దీంతో జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖలో నూతన అధికారులుగా బాధ్యతలు చేపట్టనున్నారు.

## హెపటైటిస్ 'ఎ' వైరల్ వ్యాధి

హెపటైటిస్ ఎ అనేది మానవ కాలేయానికి సంబంధించిన వైరల్ వ్యాది. ఇది వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతుంది. శుభ్రంగా లేని ఆహారం, కలుషితమైన నీరు ద్వారా శరీరానికి సోకుతుంది.

**హెపటైటిస్-ఎ వ్యాప్తికి కారణాలు :** 1) మల-ముఖ మార్గం
ఒక వ్యక్తి మలంలో ఉన్న వైరస్ మరో వ్యక్తి నోటికి చేరటం, కలుషిత తాగు నీరు, అశుభ్రమైన ఆహారం, చేతులు సరిగా కడుక్కోకపోవడం, మల మూత్ర విసర్జన తర్వాత పరిశుభ్రత పాటించక పోవటం.

**2) కలుషిత ఆహారం :** వీది ఆహారం, అశుభ్రమైన రీతిలో వండిన ఆహార పదార్థాలు తినటం, వైరస్ కలిగిన వ్యక్తి చేతులు సరిగ్గా కడుక్కోకుండా వంట చేయటం.

**3) కలుషితమైన తాగు నీరు :** డ్రైనేజీ మురుగు నీరు కలిసి త్రాగు నీరు కలుషితం, మల మూత్ర శేషాలు నీటిలో కలవటం వంటివి.

**4) సన్నిహిత సంబంధాలు :** హెపటైటిస్ ఎ ఉన్న వ్యక్తులతో సన్నిహితంగా ఉండటం, కలిసి జీవించడం వంటి ద్వారా.

**5) బాలల నుంచి :** బాలల్లో ఈ వ్యాది లక్షణాలు త్వరగా బయటకు కనబడవు. కానీ వైరస్ వాహకాలుగా ఉంటారు.

**హెపటైటిస్ "ఎ" నిరోధక చర్యలు :** ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండే నీరు తాగడం, ఆహారం తయారు, తినే ముందు చేతులు శుభ్రంగా సబ్బుతో కడుగు కోవడం, స్ట్రీట్ ఫుడ్‌కు దూరంగా ఉండటం, పిల్లలకు హెపటైటిస్ వ్యాక్సిన్ వేయించటం, మల మూత్ర విసర్జన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలి.






హెపటైటిస్" ఎ "అనేది వైరల్ లివర్ ఇన్ఫెక్షన్ (HAV) : ఇది దీర్ఘకాలికంగా శరీరంలో ఉండేది కాదు. కొన్ని వారాల లేదా నెల రోజులలో నయమవుతోంది.

**హెపటైటిస్ "ఎ" లక్షణాలు :** వైరస్ సోకిన వ్యక్తి లో 2-6వారాల మధ్యలో వ్యాది లక్షణాలు బహిర్గతం అవుతాయి.
- జ్వరం, అలసట, ఆహారం తినే ఆశక్తి కోల్పోవటం, మలినత, వాంతులు,
- ఉదరం నొప్పి, ముఖ్యంగా కాలేయభాగం వైపు నొప్పి
- మలం రంగు తెలుపుగా మారటం
- మూత్రం ముదురు రంగులో రావటం వంటివి
- కళ్ళు, చర్మం పసుపు రంగు లోనికి మారటం
- చిన్నవారిలో సరిగా కనబడదు.. పెద్ద వారికి స్పష్టంగా కనిపిస్తోంది.

**హెపటైటిస్ సోకిన వారికి చికిత్స :** హెపటైటిస్‌కు ప్రత్యేక వైరల్ ఔషదం లేదు. సహాయక చికిత్స మాత్రమే
- పూర్తిగా విశ్రాంతి, - పుష్కలంగా మంచి నీరు తాగటం
- తేలికపాటి కొవ్వు లేని ఆహార పదార్థాలు మాత్రమే తినటం
- మద్యపానం పూర్తిగా నిషేధం
- వైద్యులు సూచనలు మేరకు లివర్ ఫంక్షనింగ్ పరీక్షలు చేసుకోవాలి

**నివారణకు ముందుగా వ్యాక్సిన్ :** హెపటైటిస్ వ్యాక్సిన్ అత్యంత ప్రభావంతమైనది. పిల్లలకు ఆరునెలల వ్యవదిలో రెండు డోసులు వ్యాక్సిన్ చేయించాలి. చిన్నారులు హెపటైటిస్ వాహకాలు లు ఉంటారు, హెపటైటిస్ వ్యాది గ్రస్తులకు ఈ వ్యాక్సిన్ తప్పనిసరి.

పరిశుభ్రత చర్యలు : మరిగించిన నీరు తాగాలి, వండిన వేడి వేడి ఆహారం తినటం, భోజనానికి ముందు, తర్వాత, మలవిసర్జన తర్వాత చేతులు సబ్బుతో కడుగుకోవడం.

ఈ నిబంధనలు పాటించకుండా కలుషితమైన నీరు, ఆహారం తిన్న కారణంగా కురుపాం ఏపి గిరిజన సంక్షేమ బాలికల గురుకులంలో ఇద్దరు విద్యార్థులు మృత్యుఒడికి చేరగా 130మంది పార్వతీ పురం జిల్లా ఆసుపత్రి, విశాఖ కెజిహెచ్‌లో హెపటైటిస్-ఎతో బాదపడుతూ చికిత్స పొందుతూ ఉన్నారు.

## ఓడిఎస్ గ్రామాన్ని గుర్తించాలంటూ ఎంపిపిని కోరిన కలెక్టర్

**విశాలాంధ్ర-రాజవొమ్మంగి :** అల్లూరి జిల్లాలో 22 మండలాల్లో మండలానికి ఒక గ్రామాన్ని ఓడిఎస్ గ్రామాన్ని గుర్తించాలని,అలాగే మీ మండల లో ఒక గ్రామం సెలెక్ట్ చేయాలనిజిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ రాజవొమ్మంగి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి కి సూచించారు,ఓడిఎస్ అంటే 100/శాతం బహిరంగ మలవిసర్జన, డ్రైనేజీ వ్యవస్థను, తాగు నీరు, పరిసరాలు శుభ్రతతో పాటు ఇంటి లోపల కూడా శుభ్రత పాటించడానికి సహకారం అందించాలని సూచించారు. ఎంపిపి గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛఆంధ్ర అవార్డుల నిమిత్తం సోమవారం పాడేరు కలెక్టర్ ఆఫీసుకి వెళ్లిన సందర్భంలో కలెక్టర్‌పై విషయాన్ని అడిగినట్లు తెలిపారు.

## మెడికల్ కాలేజీల పిపిపి విధానాన్ని రద్దు చేయాలి

రైతు కూలీ సంఘం పిడిఎస్ఓ ఆధ్వర్యంలో నిరసన

**విశాలాంధ్ర-మక్కువ :** మండలంలో మార్కొండ పుట్టిలో రైతు కూలీ సంఘం, పిడిఎస్ఓ ఆధ్వర్యంలో అనారోగ్యం పాలైన కురుపాం గురుకుల విద్యార్థులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని, మెడికల్ కాలేజీల పి పి పి విధానాన్ని రద్దు చేయాలని నిరసన కార్యక్రమంఅనారోగ్యం బారిన పడిన కురుపాం గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమగ్ర చర్యలు చేపట్టాలి. 10 ప్రభుత్వ వైద్య కళాశాలల పిపిపి లీజు నిర్ణయాన్ని తక్షణమే రద్దుచేసి, ప్రభుత్వ ఆదేర్యంలోనే కళాశాలలను నడపాలిప్రతిపాదనలో ఉన్న పార్వతిపురం మెడికల్ కాలేజ్ ను తక్షణమే పూర్తి చేయాలి. జీఓ 107, 108లను రద్దు చేసి, 100% ఎంబీబీఎస్ సీట్లను ప్రభుత్వ కోటాలోనే భర్తీ చేయాలి! కురుపాం గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో కలుషితమైన నీరు తాగడం వలన దాదాపు 120 మంది ఆ పాఠశాలలో చదువుతున్న బాలికలు పచ్చకామెర్లు బారిన పడ్డారు. దసరా సెలవుల కు ఇంటికి వెళ్లిన బాలికలు ఒక్కొక్కరిగా హాస్పిటల్ పాలయ్యారు. ఇలా చేరిన వారిలో సెప్టెంబర్ 26వ తారీఖున పి.అంజలి అక్టోబర్ ఒకటో తారీఖున టి. కల్పన 10వ తరగతి విద్యార్థులు వారం వ్యవధిలోనే కేజీహెచ్ లో మరణించారు. ఎంతో భవిష్యత్తును చూడాల్సిన విద్యార్థులు ఇలా అర్థాంతరంగా మరణించడం చాలా బాధాకరమైన విషయం. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు రైతు కూలీ సంఘం, పిడిఎస్ఓ ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నది. తగిన నష్టపరిహారం చెల్లించవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం పార్వతిపురం మన్యం జిల్లా ఉపాధ్యక్షులు పీడిక అసిరి మాట్లాడుతూ కలుషిత నీరు త్రాగి దాదాపుగా 120 మంది విద్యార్థులు అనారోగ్యం పాలై హాస్పటల్ లో ఉంటే నిన్న పరామర్శించడానికి వచ్చిన మన్యం జిల్లా ఇన్చార్జ్ మంత్రి కింజరపు అచ్చంనాయుడు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పిల్లలను పరామర్శించడానికి వచ్చినట్టు లేదని ప్రతిపక్షం మీద నిందలు వేయడానికి వచ్చినట్లు ఉందని అన్నారు. అధికార ప్రతిపక్షాలు ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోవడం ఆపేసి పిల్లల ప్రాణాలు కాపాడటం పై దృష్టి పెడితే బాగుంటుంది అన్నారు. స్త్రీ శిశు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ పిల్లలు వారి ఇంట్లో మరణిస్తే ప్రభుత్వానికి ఏంటి సంబంధం అనడం సమంజసం కాదని పిల్లలకు సరైన తాగునీరు అందించకుండా వాళ్లు పచ్చ కామెర్లు బారిన పడటానికి కారణం ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. విద్యార్థుల మరణానికి ప్రభుత్వం బాధ్యత వహించి తప్పును ఒప్పుకోవాలని ఇలాంటి ఘటనలు పునవృతం కాకుండా అన్ని హాస్టల్స్ లో కూడా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని హాస్టల్స్ లో ఆర్, ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, పౌష్టికాహారాన్ని అందజేయాలని, మురుగునీరు నిలబడకుండా డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేయాలని, దోమలు పెరగకుండా ప్రతినెల క్లోరినేషన్ చేయాలని, దోమతెరలు కిటికీల కు, తలుపులకు మెస్ లు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు సరిపడినన్ని గదులు నిర్మించాలని, డైనింగ్ హాల్ వంటగదు లు అదనంగా నిర్మించాలని, ప్రతినెలా హెల్త్ చెకప్ లు నిర్వహించాలని, హెల్త్ వాలంటీర్లు లేని హాస్టల్స్ కు హెల్త్ వాలంటీర్లు ఏర్పాటు

చేయాలని మొదలగు డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పిడిఎస్ఓ జిల్లా అధ్యక్షులు కే సోమేష్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ నిర్ణయం పేద, మధ్యతరగతి విద్యార్థుల వైద్య విద్య అవకాశాలను దెబ్బతీస్తోందని విమర్శించారు. 17 కొత్త కళాశాలల్లో 10ను 33 సంవత్సరాల లీజుకు ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం వల్ల రిజర్వేషన్ కోటాలు తగ్గిపోతాయని, ఫీజులు పెరిగే ప్రమాదం ఉందన్నారు. పిపిపి మోడల్ ద్వారా ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం విద్యను వ్యాపారంగా మార్చే కుట్ర అని అన్నారు. ప్రభుత్వం పారదర్శకత లేకుండా కన్సల్టెన్సీల ద్వారా కళాశాలలను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తోందని విమర్శించారు. జీవో 107, 108లను రద్దు చేసి, అన్ని 17 వైద్య కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నడపాలని, పేదలకు అందుబాటులో ఉండే వైద్య విద్యను రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కొండపుట్టి, కోదుపెద్ద వలస, తెలగడ వలస, బొడ్డు సామంతవలస, గ్రైసీల మొదలగు గ్రామాల నుంచి ప్రజలు రైతు కూలీ సంఘం నాయకులు ప్రసాద్, వాసు, సీతయ్య, సింహాచలం వాసిరెడ్డి పెదమాకులు, బిరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోండు బొబ్బిలి 'కొమరం భీం'కు ఘనంగా నివాళులు

**విశాలాంధ్ర-దేవీపట్నం :** గోండు బొబ్బిలి కొమరం భీం 85వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఏపీ ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ అన్నారు. దేవీ పట్నం మండలం దేవారం గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో కొమరం భీం 85వ వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు నైజాం పాలనకు వ్యతిరేకంగా అమాయక ఆదివాసులను చైతన్యపరిచి జల్ జంగిల్ జమీన్ అని నినాదించి భూమి, నీరు, అడవి, సహజ వనరులపై సర్వహక్కులు ఆదివాసులకే సొంతం అని హక్కులు ఆదివాసీల హక్కుల కోసం చట్టాల కోసం అలుపెరగని పోరాటం చేసిన గోండు బొబ్బిలి కొమరం భీం నేటితరం ఆదివాసి యువతీ యువకులకు ఆదర్శమన్నారు. కొమరం భీం పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదివాసి యువతీ యువకులు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆదివాసి హక్కుల ఉద్యోగాల సాధన కమిటీ మండల ప్రధాన కార్యదర్శి చవలం విద్యాసాగర్ మాట్లాడుతూ ఈనెల 13వ, తేదీన ఆదివాసీ ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని చలో రంపచోడవరం కార్యక్రమాన్నికి ఆదివాసి ప్రజలందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర,కొమరం వెంకటేశ్వర్లు దొర,మడకం రామకృష్ణ దొర, తుర్రం వీరాయమ్మ, గ్రామ కమిటీ ట్రెజరర్ కారం శ్రీనివాసు దొర,మడకం వెంకటేష్ దొర, కుంజం రామకృష్ణ దొర,తుర్రం బాలు దొర, చవలం వెంకాయమ్మ,తాటి గంగాభవాని,తెల్లం కామన్న దొర, చవలం పోశమ్మ, తుర్రం గౌరీ సాహితి, తుర్రం శిరీష మొదలైన వారు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం

**విశాలాంధ్ర-జీకే వీధి :** మండలంలో ఈగల్ టీం చింతపల్లి జికె వీధి పోలీసుల ఆధ్వర్యంలో ఆకే రవి కృష్ణ ఐపీఎస్ ఐజిపి, మురళి ఎస్పి ఈగల్ వారి ఆదేశాల మేరకు పెదవలస జి టి డబ్ల్యూ ఏ స్కూల్ బాయ్స్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ వద్దు. బ్రో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈగల్ టీం ఎస్ నారాయణరావు, పాఠశాల వార్డెన్ వేణుగోపాల్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ ఒక వ్యక్తి జీవితం మారాలంటే అది కేవలం విద్యా ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని, ప్రతి విద్యార్థి ఈ దశలో చెడు మార్గాలకు వెళ్లకుండా ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసిస్తూ తనను తాను తీర్చిదిద్దుకోవడంతోపాటు దేశ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులు పాత్ర ఎంతో కీలకమని, నేడు విద్యార్థులు డ్రగ్స్ గంజాయి అనే మహమ్మారిని తీసుకుంటూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన తెలియజేశారు. ఎన్డీపిఎస్ సట్టాలను వివరిస్తూ గంజాయి పండించిన రవాణా చేసిన వాటికి సహకరించిన ఎండీపీఎస్ చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయన్నారు. వాటిలో చిక్కుకున్నట్లయితే జీవితం నాశనం అవుతుందని వాటికి దూరంగా ఉండాలని హెచ్చరిస్తూ అలాగే విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు, బంధువులకు పై విషయాలు తెలియపరచాలన్నారు. గంజాయి కదలికలపై సమాచారం ఉన్న 19 72 టోల్ ఫ్రీ నెంబర్ కు వాట్సప్ నెంబర్ 8977781972కు సమాచారం ఇవ్వాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ఈగల్ చేపట్టిన కార్యక్రమాలు ఆపరేషన్ క్యాంపస్, ఆపరేషన్ గరుడు ,ఆపరేషన్ ఈగల్ కోసం వివరించారు. విద్యార్థులచే డ్రగ్స్‌పైన ప్రతిజ్ఞ చేయించి డ్రగ్స్ వద్దు బ్రో నినాదం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, ఈగల్ టీం, తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్టు రద్దు చెయ్యాల్సిందే

**- నవయుగ కంపెనీపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**
**- బస్కీ గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేసిన ఆదివాసులు**

**విశాలాంధ్ర-అరకులోయ :** రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా చిట్టం వలస హైడ్రో పవర్ ప్రాజెక్టు నవయుగ బడా కంపెనీతో చేసుకున్న ఒప్పందాలు జారీ చేసిన జీఓ ఎం ఎస్ నెంబర్ 13 రద్దు చెయ్యాలని బస్కి పంచాయితీలో జరిగిన గ్రామసభలో ఆదివాసీలు ఏకీగ్రీవంగా తీర్మానం చేశారు. బస్కీ పంచాయితీ కేంద్రంలో జరిగిన గ్రామ సభలో సర్పంచ్ పాడి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హాజరైన ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గుడు క్లస్టర్ పెసా కమిటీ కార్యదర్శి పొద్దు బాలాదేవ్ మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతం ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ఏరియాలో ఆదివాసి హక్కులు చట్టాలు ఉల్లంఘించి రాష్ట్ర ప్రభుత్వం నవయుగ బడా కంపెనీకి చిట్టం వలస హైడ్రోపవర్ ప్రాజెక్ట్ 800 మెగావాట్లు కరెంటు ఉత్పత్తి కోసం జీవో నెంబర్ 13 జారీ చేసిందన్నారు.చిట్టంవలస హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఎగువ డ్యామ్ నిర్మాణం కోసం బస్కీ పంచాయితీ గిల్లిగూడ ఇరుకుగుడ మధ్యన 177 అడుగుల డ్యామ్ నిర్మాణం కోసం నవయుగ కంపెనీ సరిహద్దు దిమ్మలపాతారని ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఆదివాసులు మాత్రమే భూయజమానులని ప్రవేట్ బడా నవయుగ కంపెనీకి భూ యాజమాన్య హక్కు చెల్లదని ఆయన దుయ్యబద్దారు.ఆదివాసీ హక్కులు చట్టాలు ఉల్లంఘించి గ్రామపంచాయతీ పాలకవర్గం పెసా ఆదివాసీ గ్రామసభకు కనీసం

సంప్రదించకుండా ప్రైవేట్ బడా నవయుగ కంపెనీ దొడ్డిదారిలో చొరబడి సరిహద్దు దిమ్మలు పాతిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బస్కి పంచాయితీ గ్రామసభలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలు జీవో ఎంఎస్ నెంబర్ 13 తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఆదివాసులకు జల సమాధి చేసే ప్రాజెక్టు మాకొద్దని ఆదివాసులు గ్రామ సభలో ఏకీగ్రీవంగా తీర్మానించిందన్నారు. ఈ గ్రామ సభలో అరకులోయ మండల వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, మాజీ ఎంపీటీసీ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ బురిడీ దశరథ్ ,మాజీ సర్పంచ్ కామరాజు, మాజీ ఎంపీటీసీ నూకరాజు, పెసా కమిటీ సభ్యులు కొర్రా మాణిక్యం, పొత్తి పోరాట కమిటీ నాయకులు సమర్ధి లైచోన్, పాంగి బాబురావు ,సమర్ధి బుజ్జి బాబు, ఉప సర్పంచ్ వార్డు వార్డు సభ్యులు అధిక సంఖ్యలో ఆదివాసులు పాల్గొన్నారు.

## ముడగారపల్లిలో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం

**విశాలాంధ్ర-జీకే వీధి :** గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీకి చెందిన ముడగారపల్లి గ్రామంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ రమేష్ ఆధ్వర్యంలో ఆది కర్మయోగి అభియాన్, సూపర్ జీఎస్టీ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు, బిజెపి మండల అధ్యక్షులు కాకూరి శేఖర్ పాల్గొని నిర్వహించడం జరిగినది . పొత్తూరు కొండలరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని విజన్ 2030లో భాగంగా ప్రతిష్టవంతంగా నిర్వహిస్తున్నది అన్నారు అలాగే వంచుల పంచాయతీ పరిధిలో మూడు గ్రామాలు ముడగరపల్లి, కోడిసింగి, అడగరపల్లి గ్రామాలు ఆది కర్మయోగి అభియాన్‌లో ఎంపిక కావడం జరిగిందన్నారు ఈ మూడు గ్రామాల పరిధిలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్య తీసుకుంటుందన్నారు ఈ కార్యక్రమమునకు తెలుగుదేశం పార్టీ నాయకులు అరడ గాబ్రియల్, ముర్ల భూపతి ,జనసేన నాయకులు గుండ్ల రఘువంశి , పాంగి శ్రీను , బూడిద రామారావు, బూడిద శంకర్ రావు గారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్రి రాంబాబు,బీజేపీ నాయకులు బూడిద లక్ష్మణ్, వి ఆర్ పి మర్రి కాంతారావు , పీసా కమిటీ ఉపాధ్యక్షుడు మోహన్ , సచివాలయం సిబ్బంది గ్రామస్తులు చిట్టి బాబు , జోసెఫ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జీఎస్టీపై వ్యాసరచన పోటీలు

**విశాలాంధ్ర-అడ్డతీగల :** అడ్డతీగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు జీఎస్టీపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించబడ్డాయి. వ్యాసరచన పోటీలకు ఉత్సాహంగా విద్యార్థులు పాల్గొన్నారు ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ ప్రశంసించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు పి. శ్రీనివాసరావు, కె.రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి బి. వెంకటలక్ష్మి, ఎం.ఎన్. మూర్తి (జీఎస్టీ ఆఫీసర్), టీమ్ విద్యార్థులకు జీఎస్టీ విషయంపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు సత్తి రెడ్డి, బి. వెంకటేశ్వర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వికసిత్ భారత్‌లో విద్యార్థులను భాగస్వామ్యం చేయండి

**జిల్లా విద్యాశాఖధికారి రాజుకుమార్**

**విశాలాంధ్ర-బెలగాం :** పార్వతీపురం డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయలకు మంగళవారం వికసిత్ భారత్ బిల్డ్ థాన్ & స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్‌పై ఒక్కరోజు వర్క్‌షాప్ స్థానిక డివిఎంఎం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖాధికారి బి. రాజకుమార్ మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్రం పొంది 2047 సంవత్సరానికి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మన దేశం టెక్నాలజీ హబ్ గా తయారవ్వాలనే ఉద్దేశంతో చేపడుతున్న ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఆవిష్కరణల వైపు ఆశక్తి కలిగేలా ఉపాధ్యాయులు సిద్ధం చేయాలని, పాఠశాలలో చదివే చిన్నారుల ఆలోచనకు పెద్దపీట వేసే ఈ కార్యక్రమంలో గణిత, మరియు సైన్స్ ఉపాధ్యాయులు తప్పనిసరిగా విద్యార్థుల టీంలను తయారుచేసి ప్రాజెక్టు నమోదు చేయాలని కోరారు. ఆపై జిల్లా సైన్స్ అధికారి జి. లక్ష్మణరావు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వికసిత్ భారత్ బిల్డ్ థాన్ మరియు

స్కూల్ ఇన్నోవేషన్ యొక్క ఉద్దేశ్యం, విద్యార్థుల ఆలోచనలను ఏ విధంగా నమోదు చేయాలనే అంశాలను ఉపాధ్యాయులకు వివరించారు. దేశంలో టాప్ 200 లో ఉన్న ప్రాజెక్టులకు నేరుగా 2 లక్షలు వరకు ఆర్థిక మరియు సాంకేతిక సహకారం అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ బిల్డ్ థాన్, స్కూల్ ఇన్నోవేషన్ మారాథోన్ గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం గత సంవత్సరంలో స్కూల్ ఇన్నోవేషన్ మరథన్ లో జాతీయ స్థాయిలో టాప్ 1000 ఆలోచనలలో నిలిచిన మన జిల్లాకు చెందిన గైడ్ టీచర్లను సత్కరిస్తూ డిఈఓ మరియు సైన్స్ అధికారులు చేతుల మీదుగా రికగ్నిషన్ సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ కర్రి ప్రసాద్, ఎన్జిసి జిల్లా కో ఆర్డినేటర్ రాజు, కౌశల్ జిల్లా కో ఆర్డినేటర్ కోట అయ్యప్ప, డివిజన్ పరిధిలోని సైన్స్ ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

## పిఎం జన్మన్ బిల్లులు చెల్లించాలి

**12 రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి**
**ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాల్ దేవ్**



**విశాలాంధ్ర-పెదబయలు:** మండలలో 22 పంచాయతీ పరిధిలోగల పిఎం జన్మన్ పథకం లబ్ధిదారులకు తక్షణమే బకాయి సొమ్ము చెల్లించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు మంగళవారం మండల కేంద్రంలో వప్పుల బుజ్జిబాబు అధ్యక్షతన ఆదివాసీ గిరిజన సంఘం మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బాలుదేవ్ మాట్లాడుతూ పెదబయలు మండలంలో 22 పంచాయతీ పరిధిలో 1372 మంది పీఎం జన్మన్ పథకం లబ్ధిదారులకు రావాల్సిన బకాయి బిల్లులు కోట్లాది రూపాయలు తక్షణమే చెల్లించాలని అవినీతికి పాల్పడుతున్న హౌసింగ్ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని ఇల్లు నిర్మాణం చేసుకున్న కూడా బిల్లు పెట్టడానికి ముడుపులు చెల్లిస్తే గాని బిల్లులు పెట్టటం లేదని అలాంటి సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు పెంచుతున్నట్టు ప్రకటించింది కానీ లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో నేటికి జమచేయలేదని వెంటనే పెంచిన లక్ష రూపాయలు లబ్ధిదారులు ఖాతాకు జమ చేయాలన్నారు పెరిగిన ధరలు ఇప్పుడు ప్రభుత్వం చెల్లిస్తున్న 2 లక్షలు 39 వేల రూపాయలు ఏమాత్రం సరిపోదని యూనిట్ ధర పది లక్షలకు పెంచాలని పిఎం జన్మన్ పథకంలో 12 రకాల అభివృద్ధి సౌకర్యాలు పివిటీజీ గ్రామాల్లో అందించాలని ఆదివాసి గిరిజన సంఘంగా డిమాండ్ చేస్తున్నది అన్నారు లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని ఈ ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం అన్నారు ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి బొండా గంగాధరం అధ్యక్షులు సునీల్ కుమార్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## 9న దారకొండలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాన్ని జయప్రదం చేయండి



**విశాలాంధ్ర-సీలేరు :** జీకేవీధి మండలం దారకొండ పంచాయితీ కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ శతాబ్ది ఉత్సవాన్ని ఈనెల 9న శ్రీసీతారాముల దేవాలయం గ్రౌండ్ వద్ద నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు కార్యకర్తలు చేస్తున్నారు. దానికోసం ప్రతిరోజు శాఖ నిర్వహిస్తున్నారు. దారకొండ, దుప్పులవాడ, సీలేరు, గుమ్మిరేవుల పంచాయితీల నుండి అందరూ ఈ శతాబ్ది ఉత్సవంలో పాల్గనాలని కార్యకర్తలు ఐదు గ్రూపులుగా విడిపోయి ప్రచారం చేస్తూ శతాబ్ది ఉత్సవాన్ని జయప్రదం చేయాలని కరపత్రాల పంపిణీ చేపడుతున్నారు. ఇంకా ఒక్కరోజే అవకాశం ఉండటంతో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికి 81 మంది ఘనవేష్ తీసుకున్నారని కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆడారి సుహాషిణి, శెట్టి రూప, తగ్గి వసంతదేవీ, చీర్ల రామకృష్ణ, కొర్రా రాము,గొర్లె ఉమామహేశ్వరరావు, దుమంతి దార ఈశ్వరరావు, శెట్టి వెంకటేష్, తగ్గి వీరభద్రం, జోరంగి దేవేంద్ర, పాంగి ఈశ్వరరావు, చింతలవీధి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లను రెగ్యులర్ చేసి, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశలుగా గుర్తించాలి

**విశాలాంధ్ర-బెలగాం :** పార్వతీపురం, పెదబొండపల్లి, బందలుప్పి, డోకిశీల పిహెచ్సిలలో ఆశా వర్కర్లను రెగ్యులర్ చేయాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశలుగా గుర్తించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని కోరుతూ పార్వతీపురం పి.పి యునిట్ వద్ద నిరసనలు తెలియజేసి వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు కోశాధికారి గొర్లి వెంకటరమణ, మండల కన్వీనర్ బంకూరు సూరిబాబు, యూనియన్ నాయకులు శివాని మాట్లాడుతూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశలను కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని కోరుతున్నామన్నారు. దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించడం లేదని కార్మికులుగా గుర్తించడం లేదని ఎన్.హెచ్.ఎం స్కీం ఏర్పడి 20 సంవత్సరాలు అవుతున్నా కనీస వేతనాలు అమలు కావడం లేదని విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరియు అనారోగ్యంతో చాలామంది ఆశలు అర్థాంతంగా చనిపోతున్నారని కావున ఆశ వర్కర్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరుతున్నామన్నారు. ఆశా వర్కర్లతో సమానంగా పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశలుగా గుర్తించాలని అన్నారు. ఆశవర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశ వర్కర్లుగా మార్పు చేయాలని, అప్పటివరకు ఆశలతో సమానంగా అన్ని రకాల సౌకర్యాలు వేతనాలు చెల్లించాలని, అన్ని రకాల సెలవులు జాతీయ సెలవులు పండుగ సెలవులు వారాంత సెలవులు క్యాజువల్ లీవ్స్ మెడికల్ లీవ్స్ ఇవ్వాలని, దహన సంస్కరణ ఖర్చు రూ.20,000 చెల్లించాలి, 5 జి మొబైల్స్ ఇచ్చి సిమ్ కార్డులు ఇవ్వాలని, నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలని, పి.ఎస్.సి కి వెళ్లిన ప్రతి సందర్భంలో టిఎ,

డిఎ ఇవ్వాలని, ఎఎన్ఎం, జిఎన్ఎం శిక్షణ పొందిన ఆశలకు పర్మినెంట్ పోస్టులు భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశాల నియామకం చెయ్యాలని, నియమకాలు ప్రభుత్వమే చేపట్టాలని, రికార్డ్స్ మరియు అదనపు పనులు చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లక్ష్మి, పూజ, ఆర్. లక్ష్మి, త్రివేణి, పద్మ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానం చేసిన సుంకరివీధి ప్రజలు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని పెదబోగిలి మేజర్ గ్రామపంచాయితీ సుంకరవీధి ఐదవ వార్డులో పైడితల్లి అమ్మవారి పండగ సందర్భంగా గుడి దగ్గర,గుడికివెళ్లే మార్గంను5,7వ వార్డుమెంబర్లు పిన్నింటి లక్ష్మీరామారావు, బూడి రామారావులు, సుంకరివీధిప్రజలు పరిశుభ్రం చేశారు.మంగళ వారం దృష్టా శుభ్రంచేయమని పంచాయతీ అధికారులకు, సర్పంచ్ కు వార్డునెంబర్లు మైన మేము తెలియజేసిన కనీసం పట్టించుకోకపోవడంతో గ్రామస్తులే స్వయంగా శుభ్రం చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: జిల్లా సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన రెవిన్యూకి సంబదించిన రీ సర్వే, మ్యుటేషన్లు, ఆర్ అండ్ ఆర్, అన్నదాత సుఖీభవ, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక మొదలగు అంశాలపై సబ్ కల్లెక్టర్లు, మండల రెవిన్యూ అధికారులు, మండల అభివృధి అధికారులు, సర్వేయర్లు మరియు గ్రామ రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముందుగా అన్నదాత సుఖీభవలో పెండింగ్‌లో ఉన్నటువంటి మ్యుటేషన్లు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆధార్ సీడింగ్ పూర్తి కానీ వారి నుండి సమాచారం సేకరించి ఆధార్ సవరణలు, మ్యుటేషన్ సవరణలు చేపట్టాలని ఈ ప్రక్రియను వేగవంతముగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రీ సర్వేలో వచ్చే సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులుతో చర్చించి మండల స్థాయి సమన్వయ కమిటీ ద్వారా పరిష్కరించే విధముగా చూడాలని సబ్ కలెక్టర్‌లను ఆదేశించారు. గ్రామ వార్డ్ సచివాలయాల ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాల సర్వే ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రెవిన్యూ కి సంబందించిన భూసంబంధిత సమస్యలపై ప్రభుత్వం ఐవీఆర్‌ఎస్ ద్వారా ప్రజలనుండి ఎప్పటి కప్పుడు సంతృప్తి స్థాయిలను తెలుసుకుంటుంది. జిల్లాలో భూ సమస్యలను పరిష్కరించి సంతృప్తి స్థాయిలను పెంచాలని అధికారులకు హితవు పలికారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చే పిర్యాదులపై అధికారులు అత్యంత శ్రద్ద వహించి వాటిని పరిష్కరించాలని కోరారు. పరిష్కారం కాని భూ సమస్యలు, తగాదాలు, భూ ఆక్రమణలు, భూ దౌర్జన్యాలను సివిల్ కోర్ట్ ద్వారా పరిస్కారం అవ్వడానికి అధికారులు చొరవ చూపాలన్నారు. జీఓ యమ్ ఎస్ నెం.30, 23కి సంభవించిన సబ్ కలెక్టర్ లాగిన్‌లో ఉన్నటువంటి దరఖాస్తులను పరిశీ లించి అనుమతుల మంజూరుకు సిద్దం చేయాలని కోరారు. కుల ధ్రువీకరణ పత్రాల పంపిణీ విషయంలో జిల్లా యంత్రాంగం జాగురుకత వహించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, ఐటిడిఏ పివో శ్రీపూజ, రంపచోడవరం పివో సమ స్మరన్‌రాజ్, చింతూరు పివో అపూర్వ భరత్, రంపచోడవరం సుబ కలెక్టర్ శుభం నోఖ్వాల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, జిల్లా రెవిన్యూ అధికారి పద్మలత, మండల రెవిన్యూ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, వి ఆర్ వో లు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహణ

విశాలాంధ్ర-అనంతగిరి : కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ఆది కర్మయోగి అభియాన్ పథకం ద్వారా గ్రామంలో నెలకొన్న సమస్యలు తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, రసబండ కమ్యూనిటీ భవనం, సోలార్ విద్యుత్ పవర్, టిల్లర్ తోపాటు వ్యవసాయ పంటల విత్తనాలు, కాపీ మిర్యాల తోటల అభివృద్ధి, తోట చుట్టూ కంచె, కాఫీ పల్పర మిషన్లతోపాటు గిరిజన ప్రజలకు అవసరమైన కొత్త పథకాలు గుర్తించి ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిక అందించేందుకు అనంతగిరి పంచాయతీ రాజుపాక గ్రామంలో స్థానిక సర్పంచ్ ఎస్ రూతు ఆధ్వర్యంలో గ్రామసభను సచివాలయం సెక్రటరీ సిఎస్ దేవ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ శేఖర్ బాబు మహిళా పోలీస్ సునీత, డిఏ కుసుమ. గ్రీకర్షర్ అసిస్టెంట్ కుమారి ఇస కమిటీ సభ్యులు చిన్న గంగులు గిరిజన సంఘం నాయకులు ఎస్ నాగులు గ్రామస్తులు భీమన రాజు సింహాద్రి అప్పలరాజు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న తరహా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తాం

ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం : చిన్న తరహా, మధ్యతరహా, భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు, అందులో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన చేసేందుకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. మంగళవారం సాయంత్రం పార్వతీపురం పట్టణంలోగల పలువురు ప్రముఖులను, వ్యాపారవేత్తలను, పారిశ్రామికవేత్తలను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వారి వ్యాపార అభివృద్ధికి, తద్వారా పలువురు నిరుద్యోగులకు ఉపాధి కల్పన జరిగే విషయంపై చర్చించారు. పార్వతీపురం ప్రాంతంలో పరిశ్రమలు రాబట్టేందుకు నేను కృషి చేస్తానని, దీనికి ప్రభుత్వ సహకారం ఉంటుందని, మీరంతా ముందుకు రావాలని ఎమ్మెల్యే అన్నారు. పరిశ్రమలు ఏర్పాటు జరిగితే ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య తీరుతుందని అన్నారు. పార్వతిపురం పట్టణ అభివృద్ధి జరగడానికి మనమంతా సమన్వయంతో కృషి చేద్దామని అన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు ఐటీడీపీ కో ఆర్డినేటర్ బార్నాల సీతారాం, టిడిపి పట్టణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, కౌన్సిల్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

## జిల్లాలో పచ్చకామెర్ల కేసులు తగ్గుముఖం : కలెక్టర్ ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : జిల్లాలో పచ్చకామెర్లు (జాండీస్), హెపటైటీస్‌తో ఆసుపత్రిలో చేరిన విద్యార్థుల కేసులు తగ్గుముఖం పట్టాయని, ఇది శుభపరిణామమని జిల్లా కలెక్టర్ డా. ఎస్. ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం. మల్లిఖార్జున నాయక్ తో కలిసి మంగళవారం కురుపాం గురుకుల పాఠశాలను, పార్వతీపురంలోని జిల్లా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించి చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో సుమారు 90 మంది విద్యార్థులు చికిత్స పొందుతుండగా అందులో మంగళవారం ఉదయం 16 మంది. మధ్యాహ్నం మరో 19 మంది విద్యార్థులు వెరశీ 35 మంది విద్యార్థులను డిస్చార్జ్ చేసి వారి ఇళ్లకు పంపించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వీరందరూ పూర్తిగా కోలుకున్న అనంతరం ఇద్దరు వైద్యుల అభిప్రాయాలను నిర్ధారణ చేసుకున్న పిదప వారిని ఇంటికి పంపినట్లు చెప్పారు. అలాగే విశాఖపట్నం కెజిహెచ్ కి పంపిన వారిలో 13 మంది కోలుకున్నారని, వారిలో 8 మంది పూర్తి ఆరోగ్యంగా ఉన్నందున, వారిని వెనక్కి పంపుతున్నట్లు చెప్పారు. మెరుగైన వైద్యం అవసరమైన వారిని మాత్రమే కెజిహెచ్ లో ఉంచుతున్నామని మిగిలిన వారందరినీ వెనక్కి తీసుకురావడం ప్రారంభమైనట్లు తెలిపారు. అటువంటి వారిని తీసుకువచ్చేందుకు ఇక్కడి నుంచి వాహనాలు బయలుదేరి వెళ్లాయని, అందులో తిరుగు ప్రయాణం అయినట్లు వివరించారు. జిల్లాలో పరిస్థితి అనుకూలంగా మారుతోందని, పిల్లలందరూ రికవరీ అయినందున డిస్చార్జ్ లు మొదలైనట్లు పేర్కొన్నారు. వీరందరికి స్థానిక వైద్యులతో పాటు బయట నుంచి వైద్యులను పిలిపించి అభిప్రాయాలను తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే పిల్లలు ఇంటికి వెళ్లిన తరువాత కూడా వారు ఏవిధంగా వ్యవహరించాలి, వారి ఆహారపు అలవాట్లపై పిల్లలకు, తల్లితండ్రులకు వివరిస్తున్నట్లు చెప్పారు. వీటితో పాటు అదనంగా ప్రతీ గ్రామానికి సంబంధించిన విద్యార్థులు వారు ఇంటికి వెళ్లిన పిదప ఎఎన్ఎంల ద్వారా ప్రతి రోజు వారి ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షించడం జరుగుతుందని, ఎఎన్ఎంలు గమనించి నివేదికలను కంట్రోల్ రూంకు వచ్చేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. తల్లితండ్రులు పిల్లలను బాగా చూసుకోవాలని ఎక్కడైనా, ఎప్పుడైనా చిన్నపాటి ఆరోగ్య సమస్య ఉన్నా వెంటనే తమకు తెలియజేస్తే ఇంటి వద్దకే అంబులెన్సును పంపిస్తామని, స్థానిక వైద్యం చేయించరాదని కలెక్టర్ ఈ సందర్భంగా తల్లితండ్రులకు సూచించారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించాలని, లేనివారికి కొత్తగా నిర్మించి ఇస్తామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకున్న కలెక్టర్ కు ఈసందర్భంగా తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు కార్యదర్శి కురుపాం గురుకుల పాఠశాలను సందర్శించి ఆర్ఓ ప్లాంటును ప్రారంభించారు. పాఠశాల పరిసరాలను, గదులను, వంటకాలను నిసితంగా పరిశీలించారు. అక్కడి విద్యార్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ పర్యటనలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, పార్వతీపురం సబ్ కలక్టర్ ఆర్. వైశాలి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. గొర్లె నాగభూషణరావు, జిల్లా ఆసుపత్రి సూపరెంటెండెంట్ డా. నాగ శివ జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారతా అధికారి ఆర్. కృష్ణవేణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చకామెర్ల బాధిత విద్యార్థులను పరామర్శించిన యుటిఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-బెలగాం : కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఇటీవల పచ్చకామెర్ల వ్యాధి బారినపడి పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పార్వతీపురం మన్యం జిల్లా యుటిఎఫ్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత విద్యార్థులకు పళ్ళను అందచేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర నాయకురాలు కె. విజయగౌరి, రాష్ట్ర కార్యదర్శి ఎస్. మురళీమోహన్ రావు మీడియాతో మాట్లాడుతూ ఈసంఘటనలో మరణించిన గిరిజన విద్యార్థుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వ్యాధితో బాధపడుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించటంతో పాటు అనంతరం వారికి పౌష్టికాహారం కొరకు ఆర్థిక సాయం అందించాలన్నారు. గిరిజన గురుకులాలు మరియు ఆశ్రమ పాఠశాలల్లో స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని, అన్ని పాఠశాలల్లో ఎఎన్ఎం లను నియమించాలని కోరారు. తగు విచారణ జరిపి భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు రాకుండా తగు మౌళిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్రా భాస్కరరావు, జిల్లా సహాధ్యక్షురాలు వి. జ్యోతి, జిల్లా కార్యదర్శి కె. గోవిందమ్మ, ఆడిట్ కన్వీనర్ పి. వెంకట నాయుడు పాల్గొన్నారు.

## చేతకాని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

- మెడికల్ కళాశాలలు ప్రైవేటు పరం చేయడం సరికాదు
- మండిపడ్డ ఎమ్మెల్సీ విక్రాంత్ మాజీ ఎమ్మెల్యే కళావతి

విశాలాంధ్ర-పాలకొండ : కూటమి ప్రభుత్వం చేతకాని ప్రభుత్వమని మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడం సరికాదని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్సీ విక్రాంత్ ఇంటి వద్ద స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మా అధినేత మాజీ సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో సుమారు 17 మెడికల్ కళాశాలలను నిర్మించారని వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేయడం అత్యంత దారుణమని దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు,మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడంపై మా అధినేత జగన్మోహన్ రెడ్డి అక్టోబర్ 9వ తేదీన అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలో మాకవరపాలెం మండలం భీమబోయనపాలెం ప్రాంతానికి వస్తున్నారని ఈ కార్యక్రమానికి పాలకొండ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో వీరఘట్టం ఎంపీపీ ధమలపాటి వెంకటరమణ పాలకొండ వైస్ ఎంపీపీ కానపాక సూర్య ప్రకాష్ పట్టణ పార్టీ అధ్యక్షుడు వెలమల మన్మధరావు వైకాపా నాయకులు పాలవలస ధవలేశ్వరావు వైస్ చైర్మన్ రౌతు హనుమంతరావు సర్పంచ్ తిర్లంగి ఉపేంద్ర కుమార్ తోపాటుకౌన్సిలర్స్ వివిధ హోదాలలో ఉన్న వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం మహాధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం. : మండలం అన్నవరం గ్రామంలో ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యోగ రిజర్వేషన్ కోసం ఏజెన్సీ లో ప్రత్యేక డిఎస్సీ ప్రకటించడం కోసం ఆదివాసి హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేయడం కోసం అక్టోబర్ 13వ తేదీన చింతూరులో జరిగే మహాధర్నాని జయప్రదం చేయాలని మండలం అన్నవరం గ్రామంలో ఆదివాసి నిరుద్యోగ సంఘం ఆధ్వర్యంలో సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆదివాసి నిరుద్యోగ సంఘం మండల నాయకులు బీరబోయిన గౌతమ్ కుమార్ అధ్యక్షత వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు పాయం లక్ష్మణరావు మాట్లాడుతూ అరకు బహిరంగ సభలో ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం ఏజెన్సీలో 100% ఉద్యోగాలు స్థానిక ఆదివాసులతోనే భర్తీ చేసే విధంగా ప్రత్యేక జీఓ తీసుకురావాలని అవసరమైతే దానికి చట్టబద్ధత కల్పించే విధంగా ఏజెన్సీ ప్రత్యేక ఉద్యోగ నియామక చట్టం చేయాలని అన్నారు. 2025 లో నిర్వహించిన మెగా డీఎస్సీలో 5వ షెడ్యూల్ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఏజెన్సీ ప్రాంతంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకటించడం వలన ఆదివాసీలకు కేవలం 6% మాత్రమే రిజర్వేషన్ పర్తించిందని ఏజెన్సీలో ఈ విధమైనటువంటి రూల్ ఆఫ్ రిజర్వేషన్ దారుణం అన్నారు. సామాజికంగా విద్యాపరంగా ఇప్పుడిప్పుడే అభివృద్ధిలోకి వస్తున్న ఏజెన్సీ ఆదివాసులపై ప్రభుత్వం అవలంబించే విధానాలు వలన తీవ్ర అన్యాయం జరుగుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక ఉద్యోగాలు స్థానిక ఆదివాసులతోనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఆదివాసి పోరాటాలను తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరం గ్రామ పెద్దలు, పెసా అధ్యక్షులు బురక మూరయ్య, సోడె సత్తిబాబు సోడె దినిష గారు, ఆదివాసి నిరుద్యోగ సంఘం మండల నాయకులు పాయం కన్నారావు, సోడె రాజేష్, సోంది విశ్వనాథ్, కథల ముత్యాల రెడ్డి, ఆదిత్య, నితిన్, దుర్గాప్రసాద్, శివుడు, గ్రామ ప్రజలు నిరుద్యోగులు పాల్గొన్నారు.

## ముడగారపల్లిలో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీకి చెందిన ముడగారపల్లి గ్రామంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ రమేష్ ఆధ్వర్యంలో ఆది కర్మయోగి అభియాన్, సూపర్ జీఎస్టీ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు, బిజెపి మండల అధ్యక్షులు కాకూరి శేఖర్ పాల్గొని నిర్వహించడం జరిగినది. పొత్తురు కొండలరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని విజన్ 2030లో భాగంగా ప్రతిష్టపంతంగా నిర్వహిస్తున్నది అన్నారు అలాగే పంచుల పంచాయతీ పరిధిలో మూడు గ్రామాలు ముడగరపల్లి, కోడిసింగి, అడగరపల్లి గ్రామాలు ఆది కర్మయోగి అభియాన్‌లో ఎంపిక కావడం జరిగిందన్నారు ఈ మూడు గ్రామాల పరిధిలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్య తీసుకుంటుందన్నారు ఈ కార్యక్రమమునకు తెలుగుదేశం పార్టీ నాయకులు అరడ గాబ్రియల్, ముర్ల భూపతి, జనసేన నాయకులు గుండ్ల రఘువంశి, పాంగి శ్రీను, బూడిద రామారావు, బూడిద శంకర్‌రావు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్రి రాంబాబు,బీజేపీ నాయకులు బూడిద లక్ష్మణ్, వి ఆర్ పి మర్రి కాంతారావు, పీసా కమిటీ ఉపాధ్యక్షుడు మోహన్, సచివాలయం సిబ్బంది గ్రామస్తులు చిట్టి బాబు, జోసెఫ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.